# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం వార్త



శనివారం 15, ఏప్రిల్ 2023 | 16 పేజీలు




2లో...

## ఘనంగా అంబేద్కర్ జయంతి

- నివాళులర్పించిన కలెక్టర్, ప్రజా ప్రతినిధులు

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 33







సాధారణ నిధులూ హాంఫట్

అప్పులపాలైన సర్పంచ్‌లు

సింఎం ఖమ్మం హామీకి మోక్షమెప్పుడు

వివరాలు 2 లో..

# పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం



**అశ్వారావుపేట-ప్రభాతవార్త**

పల్లెలే ప్రగతికి పట్టుకొమ్మలన్న మహాత్ముని ఆశయానికనుగుణంగా., మన భారత రాజ్యాంగంలో గ్రామ పంచాయతీల పురోభివృద్ధికి అవసరమైన అన్ని హంగులూ సమకూర్చిన విషయం మళ్ళీ కొత్తగా చెప్పక్కర్లేదు. అదే బాటలో రాజీవ్‌గాంధీ ప్రధానమంత్రి అయ్యాక 1986 తరువాత.,నేరుగా సర్పంచ్‌ల ఖాతాకి నిధులు సమకూర్చడం అదో విప్లవాత్మక నిర్ణయమంటూ ఆనాడు కేంద్ర ప్రభుత్వం ప్రశంసలందుకున్నది. అదే ఒరవడి చాలా ఏళ్ళుగా కొనసాగుతూ., చివరికి తెలంగాణా ఏర్పాడ్డాక కూడా ఈ మధ్యనే తండాలకు కూడా పంచాయతీ హోదాలు అందించి బైఫెరికేట్ చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అందరి అభినందనలందుకున్నారు. అయితే గడచిన కొంతకాలంగా జరుగుతున్న వ్యవహారం చూస్తే.,రాష్ట్రప్రభుత్వం ఎందుకిలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నదో అర్థం కావట్లేదు. న్యాయంగా రావాల్సిన నిధులను సర్కార్ నిలిపివేస్తున్నది. సర్పంచ్-ఉపసర్పంచ్‌ల వద్ద ఉండాల్సిన "కీ" ని ఎంపిడిఓల వద్ద పెట్టుకుని, వచ్చిన ఫండ్‌ని వచ్చినట్లు లాగేసి, ప్రభుత్వం తన ఇతరత్రా అవసరాలకు వాడేసుకుంటున్నదనే విమర్శలు చాలా రోజులుగా వింటూనే ఉన్నాం.



## పాఠశాలల పున: ప్రారంభం రోజే.. పుస్తకాల పంపిణీ

నిర్ణయించిన ప్రభుత్వం

ఈ మేరకు పుస్తకాల సరఫరాకు చర్యలు

**ఖమ్మం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త :** కొత్త విద్యాసంవత్సరంలో పాఠశాలలు తెరిచే తొలి రోజు విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు పుస్తకాల సరఫరాకు చర్యలు చేపట్టింది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం కూడా ప్రారంభించడంతో రెండు విడతలుగా పుస్తకాలు పంపిణీ చేస్తోంది. 2022-23 విద్యాసంవత్సరంలో పుస్తకాల ముద్రణ ఆలస్యం కావడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈసారి అలా జరగడానికి వీల్లేదంటూ ముందే ప్రణాళిక ప్రకారం ముద్రణకు శ్రీకారం చుట్టారు. కొన్ని పుస్తకాలు ఇదివరకే జిల్లాకు చేరవేశారు. ఈ నెలలో మరికొన్ని వచ్చాయి.

**గతేడాది ఆంగ్ల మాధ్యమంతో ఇబ్బందులు..**

ప్రభుత్వ పాఠశాలల్లో 2022-23 విద్యాసంవత్సరంలో ఆంగ్ల మాధ్యమం ప్రారంభించారు. వారికి పుస్తకాలను స్పెల్-1,2 ముద్రించారు. మొదటి స్పెల్ పుస్తకాలు ముద్రణలో ఆసల్యం కావడంతో



2లో...



16లో..

## నిషేధిత మావోయిస్టు పార్టీ దళ సభ్యుడు లొంగుబాటు

- వివరాలు వెల్లడించిన ఎస్పీ వినీత్



## చీమలపాడు ఘటనకు.. బిఆర్ఎస్ పార్టీదే బాధ్యత

ముగ్గురి ద్వారానే నష్టపరిహారం అందజేయాలి

బాధిత కుటుంబాల సంరక్షణ ప్రభుత్వానిదే

మాజీ ఎంపి పొంగులేటి



2లో...





9లో...

## దేశభక్తి ముసుగులో సంపదను దోచుకుంటున్న బీజేపీ

-సీపీఐ ఆధ్వర్యంలో దుమ్ముగూడెంలో కొనసాగిన ప్రజాచైతన్య యాత్ర

## పంచాయతీ వ్యవస్థ నిర్వీర్యం

(మొదటి పేజీ తరువాయి..)

దీనిపై ఆందోళనలు కూడా జరిగాయి. పంచాయతీల్లో కొందరు సర్పంచ్‌లు అప్పులు తెచ్చి పనులు చేయడం, అవి సకాలంలో చేతికి రాక ఆత్మహత్యలకు పాల్పడిన అవాంఛనీయ సంఘటనలూ తెలియందేంకాదు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని మేజర్-మైనర్ పంచాయతీల్లో తాజా పరిస్థితులను గమనిస్తే చాలా బాధాకరమైన అంశాలు గోచరిస్తున్నాయి. అశ్వారావుపేట నియోజకవర్గంలోని కొన్ని ప్రధాన ప్రాంతాల్లో ఈ సమస్య ఎంత తీవ్రంగా ఉన్నదంటే., సర్పంచ్‌లు ఉపసర్పంచ్‌లకి ఏడుపొకటే తక్కువ.

**సాధారణ నిధులనూ ఆపేస్తున్నారు:**

నేరుగా గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే 15వ ఆర్థిక సంఘ నిధులనేవే లేకపోతే ఈరోజున పంచాయతీల్లో ఈ మాత్రం అభివృద్ధి కూడా ఉండేది కాదని అనేక పాలకమండళ్ళు అభిప్రాయపడుతున్నాయి. రాష్ట్రం నుంచి విడుదల కావాల్సిన "రాష్ట్ర ఆర్థిక సంఘం" నిధులివ్వకుండా అడ్డుకుంటున్నారని వారంతా ఆరోపిస్తున్నారు. ఉదాహరణకు అశ్వారావుపేట మేజర్ గ్రామ పంచాయతీ స్థితినే పరిశీలిద్దాం. సాలీనా ఈ పంచాయతీలో రూ.2.50కోట్ల లావాదేవీ జరుగుతుంది. ఇందులో సగం కేంద్ర నిధులు తత్తిమావి రాష్ట్రం ఇవ్వాల్సిన వాటా. కాగా సెంట్రల్ ఫండ్ మాత్రం విధిగా అందుతున్నది. దీన్నుంచి 50శాతం శాశ్వత పనులు, మిగిలిన 50శాతం వీధిదీపాలు, మోటార్ల మరమ్మతులు, సిబ్బంది వేతనాలు, మంచినీటి సరఫరా నిర్వహణ తదితర పనులకు వినియోగించుకోవాలి. స్టేట్ ఫండ్ లో కూడా ఇదే దామాషాలో ఖర్చు చూపించాలి. ఐతే స్టేట్ బడ్జెట్ మాత్రం ఎప్పటికప్పుడు "ఫ్రీజ్" అవుతున్నది యదార్థం. దీంతో పంచాయతీ నిర్వహణ పాలకమండళ్ళకు పెను భారంగా తయారయింది. అశ్వారావుపేటలో అయితే ట్రాక్టర్లకు డీజిల్ కూడా కరవైపోయింది. ఇప్పటికే దాదావు రూ.లక్షకు పైగా పెట్రోల్‌బంకులకు పంచాయతీలు చెల్లించాలి. ఇవి ఇవ్వకపోతే ఇకపై వీళ్ళకు అప్పుకూడా పుట్టని పరిస్థితి ఉన్నది. శానిటేషన్ వర్కర్లకు సకాలంలో వేతనాలు చెల్లించకపోతే.,డ్రైనేజీల్లో మురుగు పేరుకుపోతుంది. ఇప్పటికే ఈ సమస్య మొదలయిపోయింది. దమ్మపేట మేజర్ పంచాయతీలో కూడా ఇదే దుస్థితి. ఇక్కడ రూ.48లక్షల జనరల్ ఫండ్ ఉంది. అశ్వారావుపేట-దమ్మపేట ఈ రెండు పంచాయతీల్లో కూడా ప్రజలనుంచి వసూలు చేసిన ఇంటి-నీటి పన్నుల డబ్బుని కూడా ఫ్రీజ్ చేసినట్లు పంచాయతీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఈ వసూళ్ళని బ్యాంకుల ద్వారా ట్రెజరీలకు జమ చేస్తారు. ఆ తరువాత వాటిని బిల్లుల ద్వారా పంచాయతీ అవసరాలకు వాడుకోవచ్చు. కానీ ఇప్పుడా పరిస్థితి లేదంటున్నారు. ఈ డబ్బుని కూడా ట్రెజరీలో జమ కాగానే ఆపేస్తున్నారు. చెక్ కొడితే జీరో అవుతున్నది. అక్కౌంట్‌లో బ్యాలెన్స్ మాత్రం చూపుతుంది, ఫ్రీజింగ్ యదాతథం. ఇదీ కథ. అప్పులు తెచ్చి పనులు చేశారు. మంచినీటి సరఫరా పారిశుధ్యం వంటి అంశాల్లో డబ్బులు ఉన్నా లేకున్నా, పాలకమండళ్ళు విధిగా పనులు చేయాలి. వీళ్ళ దగ్గర పైకం లేదని ఆ పనులు ఆపే పరిస్థితి ఉండదు. విద్యుత్ మోటార్లు పాడైతే మరమ్మతులు చేసి ప్రజలకు మంచినీరందించాలి. అది తప్పేది కాదు. అక్కడ విఫలమైతే ప్రజలనుంచి తిరుగుబాటు వస్తుంది. అందుకని గత్యంతరం లేక పంచాయతీలు అప్పులు తెచ్చి పనులు చేసి నానా అవస్థలు పడుతున్నాయి. మరో ఉదాహరణని చూస్తే అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట ఉపసర్పంచ్ జుజ్జూరు రాంబాబు తన సొంత డబ్బులతో ప్రహరీ గోడ కట్టి, ఆ బిల్లు సంపూర్ణంగా చేతికందక సతమతమవుతున్నారు. ఇలాంటి దౌర్భాగ్యం మునుపెన్నడూ చూడలేదని రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ఒక ఉదాహరణ మాత్రమే ఇలాంటివి ప్రతీ చోటా కోకొల్లలు. ఈరోజున పట్టుకొమ్మలైన పల్లెల స్థితిగతులివి. మరి రాష్ట్రప్రభుత్వం ఇంకెప్పుడు సరిదిద్దుతుందో అర్థంకావట్లేదని సర్పంచ్‌లు బాధపడుతున్నారు. ఇలానే ఉంటే రాబోయే ఎన్నికల్లో ఎదురుదెబ్బతప్పదని వాళ్ళు నొచ్చుకుంటున్నారు. ఇందులో మూడువంతులమంది బిఆర్ఎస్ సానుభూతిపరులే కావడం గమనార్హం.

**సిఎం ఖమ్మం హామీ అమలయ్యేదెప్పుడు ?**

ఈఏడాది జనవరి 18 న ఖమ్మంలో జరిగిన తొలి బిఆర్ఎస్ ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక హామీ ఇచ్చారు. ప్రతీ పంచాయతీకి రూ.10లక్షల అదనపు నిధులిస్తానని ఆయన చెప్పారు. మూడు మాసాలవుతున్నది. ఇంతవరకూ సాకారం కాలేదు. ప్రొసీడింగ్ ఇచ్చినప్పటికీ ఫలితం మాత్రం సకాలంలో కనిపించడంలేదని, ఏ పనికి ఈ రూ.10 లక్షలు వాడతారో ఎక్షన్ ప్లాన్ పంపాలని చెబుతారని, తీరా పంపితే అది పాసయ్యేదెన్నడో తెలియడంలేదని అంటున్నారు. ఇందులో రూ.ఒక లక్ష మాత్రం కోతులు-కుక్కల నియంత్రణకు వినియోగించాలనే ఖచ్చితమైన నిబంధన మాత్రం చూపిస్తూ, రూ.10లక్షల సంగతి మాత్రం తేల్చడంలేదని కొందరు మేజర్ పంచాయతీల సర్పంచ్‌లు-ఉపసర్పంచ్‌లు వాపోతున్నారు.

## పాఠశాల పున: ప్రారంభంరోజే పుస్తకాలు పంపిణీ

(మొదటి పేజీ తరువాయి..)

సరఫరాలో ఆలస్యం అయ్యింది. పూర్తిస్థాయిలో ముద్రణకాకపోవడంతో గతేడాది అక్టోబర్, నవంబర్ వరకు సరఫరా అవుతూనే ఉన్నాయి. చాలా మందికి అందకపోవడంతో స్నేహితుల వద్ద పుస్తకాలను తీసుకుని చదువు కున్నారు. కొత్త విద్యాసంవత్సరంలో అలాంటి ఇబ్బందులు రాకూడదన్న ఉద్దేశ్యంతో విడతల వారీగా జిల్లాకు పాఠ్యపుస్తకాలను తరలిస్తున్నారు. జిల్లాకు వస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు పక్కదారి పట్టకుండా వాటిపై ముద్రించిన బార్‌కోడ్ వివరాలను నమోదు చేసుకొని గోదాంలో భద్రపరుస్తున్నారు.

**నిఘా అవసరం..**

ప్రభుత్వ పాఠశాలలకు ఉచితంగా సరఫరా చేసే పుస్తకాలు పక్కదారి పట్టకుండా అధికారులు నిఘా పెట్టాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర ఉన్నతాధికారులు పుస్తకాల ముద్రణ సమయంలోనే జాగ్రత్త వహిస్తూ వాటిపై వరుస సంఖ్య, క్యూఆర్ కోడ్ ముద్రిస్తున్నా పలుచోట్ల ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత పుస్తకాలు ప్రత్యక్షం అవుతున్నాయి. జిల్లాకు ఎన్ని అవసరమో ముందే ఇండెంట్ తీసుకుని పుస్తకాలు సరిపడా సరఫరా చేస్తున్నా చివరికి వచ్చేసరికి చాలామందికి ఒకటి, రెండు పుస్తకాలు అందించలేకపోతున్నారు. అంటే అవి పక్కదారి పడుతున్నాయని అర్థం అవుతోంది. బహిరంగ మార్కెట్‌లో పుస్తకాల ధర రూ.వందల్లో ఉండటంతో పలువురు ఉచిత పుస్తకాలను పక్కదారి పట్టిస్తున్నారు. దీంతో ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. ముందు నుంచి పకడ్బందీగా నిఘా ఉంచితే విద్యార్థులందరికీ సరిపడా పుస్తకాలు అందుతాయని పలువురు కోరుతున్నారు.

# చీమలపాడు ఘటనకు బిఆర్ఎస్ పార్టీదే బాధ్యత

కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రిల్ 14

చీమలపాడు గ్రామంలో సిలిండర్ పేలి మృత్యువాత పడ్డ మూడు కుటుంబాలను ఎంఎల్ఏ, బిఆర ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎంపి బాధ్యత వహించి వారే నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సింగరేణి మండలం చీమలపాడులో ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా జరిగిన దుర్ఘటనలో మృతి చెందిన కుటుంబాలను శుక్రవారం పరామర్శించారు చీమలపాడులో అజ్మీర మంగు, స్టేషన్ చీమలపాడులో బానోతు రమేష్, గేటు రేలకాయలపల్లిలో ధర్మసోతు లక్ష్మణ్ కుటుంబాలను పరామర్శించి ఒకో క్క కుటుంబానికి రూ. 50వేల వంతున ఆర్థిక సహాయం అందజేసారు. కుటుంబసభ్యులకు బరోసా కల్పించి అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందజేస్తామని అధైర్యపడవద్దని అన్నారు. అనంతరం విలేకరుల సమావేశంలో మాజీ ఎంపి మాట్లాడుతూ చీమలపాడు సంఘటన పూర్తిగా బిఆర్ఎస్ పార్టీదే బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించటం కాదు, ఎంఎల్ఏ, ఎంపి, పార్టీ





అధ్యక్షులతో ద్వారా రికవరీ చేసి బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందజేయాలన్నారు. ఆత్మీయ సమ్మేళనంలోనే ఘటన జరిగితే దాని నుండి తప్పించుకునేందుకు నాయకులు యత్నించటం దురదృష్టకరమన్నారు. గతంలో ఆంధ్రాలో జరిగిన ఒక ప్రమాదంలో తెలంగాణ వాసులు చనిపోతే ఏపి ప్రభుత్వం రూ. 5లక్షలు పది రోజుల వ్యవధిలో అందజేసిందని ఇప్పటికీ తెలంగాణ ప్రభుత్వం బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేయలేదని ఆరోపించారు. మృతుల కుటుంబాలకు రూ. 50లక్షలు, గాయపడిన వారికి రూ. 25లక్షలు బిఆర్ఎస్ పార్టీ బాధ్యత వహించి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేసారు. మరణించిన కుటుంబాలకు ఏ ఇబ్బంది వచ్చినా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలిపినట్లు పేర్కొన్నారు. గాయాలపాలైన వ్యక్తులను హైదరాబాద్‌లో గురువారం పరామర్శించి తాను అండగా ఉంటానని భరోసా కల్పించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, బొర్రా రాజశేఖర్, విజయబాయి స్వర్ణకుమారి, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, గుగులోతు శ్రీనునాయక్, ఎండి హనీఫ్, మండెపూడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు

**- నివాళులర్పించిన కలెక్టర్.. ప్రజా ప్రతినిధులు**

ఖమ్మం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:

విశ్వ మానవమూర్తి బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక అంబేద్కర్ కూడలిలో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, డీసీఎంఎస్ చైర్మన్ కూరాకుల నాగభూషణం, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, కార్పొరేటర్లు బి.జి. క్లెమెంట్, అమృతమ్మలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ.. చిన్నతనం నుండి సామాజిక వివక్షను ఎదుర్కొన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కష్టపడి ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకున్నారన్నారు. తన చదువును, జీవితాన్ని పూర్తిగా అణగారిన పేద, దళితవర్గాల అభివృద్ధికి అంకితం చేశారని, ఆయన జీవితం మనందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికి దిక్సూచిగా నిలిచిందని, ఎన్నో దేశాల్లో రాజ్యాంగాలు మారుతూ వచ్చాయని, మన రాజ్యాంగం నేటికి ఆచరణలో ఉందన్నారు. బలహీనవర్గాలకి స్వర్ణకాలమని, క్రొత్తగా నిర్మించిన సచివాలయానికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామకరణం చేశారని, అది ఈ నెలలో ప్రారంభం కానుందని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ఉత్తమమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అన్నారు. నగర మేయర్ నీరజ మాట్లాడుతూ.. స్వేచ్ఛ, సమానత్వాన్ని జీవిత సూత్రాలుగా, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడు బి.ఆర్. అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ కేవలం బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికే కాకుండా భారతదేశంలోని ప్రతి ఒక్క వర్గానికి సమన్యాయం చేసుకుంటూ రాజ్యాంగ రూపకల్పన చేశారని తెలిపారు. అనంతరం మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సామాజిక పరివర్తన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, ట్రైనీ ఐపీఎస్ అవినాష్ కుమార్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి సత్యనారాయణ, ఈడీఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాసరావు, జెడ్పీసీఈవో వి.వి. అప్పారావు, సీపీవో శ్రీనివాసరావు, జిల్లా ఉపాధికల్పన అధికారి శ్రీరామ్, అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ ఎల్లయ్య, కో కన్వీనర్లు అంజయ్య, నాగలక్ష్మీ, మనోజ్, ఏసోబు, శ్రీను, ప్రభాకర్, నాయకులు పగడాల నాగరాజు, లింగాల రవికుమార్, నెహ్రూ, డాక్టర్ కృష్ణారావు, సంఘాల నాయకులు, ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ అందరివాడు

**-డా.బీ.ఆర్.అంబేద్కర్‌ను ఒక్కరోజే కాదు .. ప్రతి రోజు తలుచుకోవాలి**

**-అంబేద్కర్ అడుగుజాడల్లో మనమందరం నడవాలి**

**-జిల్లా ఎస్పీ వినీత్,అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

కొత్తగూడెం, ప్రభాతవార్త :



అంటరాని తనం వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదురైన అవమానాలకు ఆయుధంగా మలచుకుని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచ మేధావి అయ్యారని ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమ్యూనిటీ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. ఒక్కరోజే కాదని ప్రతి రోజు ఆ మహనీయుని తలుచుకోవాలని చెప్పారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అడుగుజాడల్లో మనందరం నడవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అంబేద్కర్ జయంతి మన అందరికీ పెద్ద పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఉత్సవ కమిటీ కన్వీనర్ సబ్బారావు మధుసూదన్‌రాజు, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు శివభాస్కర్, లక్ష్మణ్‌రావు, గౌరవ అధ్యక్షులు కూసపాటి శ్రీను, మద్దెల శివకుమార్, కో కన్వీనర్లు కొప్పరి నవతన్, కూరపాటి రవీందర్, కోటా శివశంకర్, నక్కా స్రుజన, బడికల పుష్పలత, దాసరి శ్రీను, బొకురు పరమేష్, మేదర వెంకటముత్యం, మెల్లం పురుషోత్తం, ఏమునూరి లక్ష్మీబాయి, కనుకుంట్ల శ్రీను, భూపతి అప్పారావు, కనుకుంట్ల నిర్మల, మాతంగి సంతోష్, కమిటీ సభ్యులు రెంటపల్లి మాధవి, కుంపటి నాగరాజు, గద్దం వెంకటేశ్వర్లు, మల్లారపు శ్రీకాంత్, దాసరి సారధి, భూపతి అశోక్, దాక్టారపు లక్ష్మమ్మ, చీకటి సుధాకర్, ఇరిగెల మొగిలి, చెదలవాడ సూరి, ఇల్లా పరమేష్, సూదం నాగరాజు, కౌన్సిలర్ రూపా, బిసి సంఘం నాయకులు రెడ్డిమళ్ల వెంకటేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# కూలీల ఆటోను ఢీ కొన్న బొలేరో-పదిమందికి గాయాలు

**మధిర,ఏప్రిల్14 ప్రభాతవార్త**

రోజువారి వ్యవసాయకూలీ పనులకు గాను వెళ్తున్న కూలీల ఆటోను వెనుకనుండి బొలేరో వాహనం ఢీకొనడంతో ఆటోలో ప్రయాణిస్తున్న పదిమందికి గాయాలయ్యాయి. ఈప్రమాదం శుక్రవారం మండల పరిధిలోని ఖాజీపురం శివారులో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఆత్కూరు గ్రామానికి చెందిన పలువురు మహిళలు వ్యవసాయకూలీపనినిమిత్తం ఆటోలో వెళ్తున్న సందర్భంలో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదం జరిగిన విషయాన్ని తెలుసు కున్న ఆత్కూరు గ్రామసర్పంచ్ అబ్బూరి సంధ్యారాణి,తెరాస యూత్ అధ్యక్షుడు రామన్ సంఘటనాస్థలానికి చేరుకుని క్షతగాత్రులను



మధిర ప్రభుత్వ సిహెచ్‌సికి తరలించారు. వీరిలో ఇరువురుకి బలమైన గాయాలు కాగా, మరో ఐదుగురికి తలకు గాయాలు కావడంతో అత్యవసరమైన వైద్యసేవలతో పాటు ప్రత్యేక వాహనంలో వారికి అవసరమైన సిటిస్కాన్ చేయించేందుకు గాను నందిగామకు తరలించి పరిక్షలుచేయించారు. ప్రమాదంలో గాయపడిన వారికి ఎవరికి ప్రాణాపాయస్థితి లేదని, అవసరమైన పరిక్షలు నిర్వహించి రిపోర్టల ఆధారంగా వైద్యసేవలను అందిస్తున్నట్లు వైద్యాధికారి కనకపూడిఅనిల్ కుమార్ తెలిపారు. ఈప్రమాదానికి కారణంగా భావిస్తున్న బొలేరో వాహనానికి చెందిన డ్రైవర్,యజమాని బాదితులకు అవసరమైన చికిత్సలు దగ్గరుండి చేయించడంలో పాలుపంచుకున్నారని సర్పంచ్ సంధ్యారాణి తెలిపారు. తక్షణమే స్పందించి తమకు వైద్యసేవలను అందేలా చూసిని సర్పంచ్‌కు బాదితులు,కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈప్రమాదానికి సంబందించి ఇప్పటివరకు పోలీసులకు ఎటువంటి ఫిర్యాదు అందలేదని సమాచారం.

# దేశమానవాళి అస్థిత్వానికి అంబేద్కర్ రాజ్యాంగమే మూలం

**మధిర,ఏప్రిల్14ప్రభాతవార్త**

ప్రపంచ దేశాలలో మన దేశకీర్తిప్రతిష్టను చాటుతూ దేశమానవాళి అస్థిత్వాన్ని నిలబెట్టుకోవడంలో రాజ్యాంగనిర్మాత డా.బిఆర్అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్పూర్తే మూలమని,ఆయన అందరివాడని, అణగారిన వర్గాలకే నాయకునిగా చెప్పడం తప్పని జిల్లా పరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా.వాసిరెడ్డిరామనాథం, పలువురు నాయకులు వేర్వేరుగా పేర్కొన్నారు. శుక్రవారం డా.బిఆర్అంబేద్కర్ 132వ జయంతిని పురష్కరించుకుని మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లోని ఆయన విగ్రహానికి రాజకీయపార్టీల నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయసంఘాలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీవర్గాలకు చెందిన సామాజికపర సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అలాగే ప్రత్యేకంగా పార్టీకార్యాలయాలలో, ప్రభుత్వ కార్యా



యాలల్లో, గ్రామగ్రామాన అన్ని వర్గాల ప్రజలు అంబేద్కర్ జయంతివేడుకల్లో పాల్గొ న్నారు. లింగాలకమల్‌రాజ్ మాట్లాడుతూ యావత్ భారతజాతి గర్వపడే విధంగా హైదరాబాద్ నడిబొడ్డున 125 అడుగులు కాంశ్యవిగ్రహాన్ని ఏర్పాటుచేసి మహానాయకునికి సిఎం కెసిఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్‌పార్టీ ప్రభుత్వం సమున్నత నివాళిఅర్పిస్తున్నదన్నారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాలలో నాయకులు మాట్లాడుతూ నేడు దేశంలో రాష్ట్రంలో ప్రజాస్వామ్య విలువలతో ప్రభుత్వాలు పాలన సాగిస్తున్నా, సంక్షేమపథకాలు అమలుచేస్తున్నా అది అంబేద్కర్ రచించిన మార్గనిర్దేశనం చేసిన రాజ్యాంగం ద్వారానే అన్నారు.

**పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో :** పట్టణ పోలీస్‌స్టేషన్‌లో జరిగిన కార్యక్రమంలో సిఐ ఒడ్డేపల్లిమురళి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి గౌరవవందనాన్ని సమర్పించి నివాళిఅర్పించారు. ఈకార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని మధిరటౌన్,రూరల్ ఎస్‌హెచ్‌వోలు సోమసతీష్‌కుమార్,కె.శ్రీధర్ పాల్గొన్నారు.

# పథకం ప్రకారమే భార్యను హత్యచేసిన భర్త

**రెండురోజుల్లో కేసు చేదించిన పోలీస్**
**నిందితుల రిమాండ్**

**దమ్మపేట రూరల్ , ప్రభాతవార్త :**

అధనపు కట్నం కావాలని, తన ఇంటికి వారసుడు పుట్టలేదని, ఆడపిల్ల తో అన్నివిదాలుగా ఇబ్బందులే అంటూ తరచూ వేదిస్తుండేవాడు. మృతురాలి ఇంటి నుండి అధనంగా కట్నం తీసుకురావాలని తరచుగా కుటుంబంలో గొడవలు పెట్టుకుంటూ, తన భార్యతో కాకుండా ఇతరత్రా వివాహేతర సంబందాలు పెట్టుకొని పెద్దల సమక్షంలో జరిగిన దాంపత్య జీవితంలో విషాదం మిగిల్చాడు. ఏడడుగులు తనతో నడిచి, సర్వం భర్తే అని నమ్మిన ఓ అభాగ్యురాలిని చీరతో ఉరివేసి, ఆపై గాయాలు చేసి తన కసాయితనాన్ని విశ్వరూపాన్ని చూపి హత్యచేశాడు, పైగా ఆ ఘటనను గుండెపోటుగా చిత్రీకరించే యత్నం లో తన అన్న చల్లా దిలీప్, తండ్రి చల్లా చెన్నారావులను భాగస్వామ్యం చేశాడు. చివరికి పోలీసులకు చిక్కడంతో కుటుంబంలోని తండ్రి,ఇద్దరు కొడుకులు రిమాండ్ ఐన ఘటన మండలంలోని వడ్లగూడెంలో చోటుచేసుకుంది. అశ్వారావుపేట సిఐ బాలకృష్ణ, దమ్మపేట యసై శ్రావణ్‌కుమార్‌లు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.

ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణం రాంనగర్‌కు చెందిన ఎర్ర నాగేంద్రరావు తన కూతురు ఎర్ర మౌనికను 2010లో దమ్మపేట మండలం వడ్లగూడెం గ్రామానికి చెందిన చల్లా నాగేంద్రబాబుతో వివాహం జరిపాడు. ఈ



దంపతులకు ఒక అమ్మాయి సంతానం. కాగా గత కొంతకాలంగా వీరి దాంపత్యంలో గొడవలు మొదలయ్యాయి. మృతురాలి భర్త నాగేంద్రబాబు తన భార్యను తరచుగా వేధింపులకు గురిచేస్తుండేవాడు. అధనపు కట్నం కావాలని, తనకు వారసుడు పుట్టలేదని ఇలా అనేక పర్యాయాలు గొడవలు చేసేవాడు.

ఈక్రమంలోనే అక్రమ సంబందాలు పెట్టుకొని తన భార్య మౌనికను హింసించేవాడు. ఈ నేపథ్యంలో ఎలాగైనా తన భార్యను అడ్డుతొలగించుకోవాలనే ఆలోచనతో పథకం రచించాడు. ఈ నెల 10 వతేదీన ఎప్పటిలాగానే మంచిగా నిద్రించే సమయంలో ఎవరికీ అనుమానం రాకుండా భార్య చీరతో ఉరివేసి రాత్రికి రాత్రే హతమార్చాడు. అంతకు ముందు చేసిన గాయాలు భార్య శరీరంపై ఉన్నాయనే సంగతిని మరిచిపోయి, నిద్రలో గుండెపోటు వచ్చి మరణించినట్లుగా మౌనిక తల్లిదండ్రులకు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. వెంటనే కల్లూరు నుండి మౌనిక తల్లిదండ్రులు వచ్చి చూడగానే వారికి అనుమానం రావడంతో దమ్మపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు.



కేసునమోదు చేసుకున్న దమ్మపేట యసై శ్రావణ్ కుమార్ పోస్టుమార్టంకు పంపించారు. రిపోర్టల ఆదారంగా మృతురాలి శరీర భాగాలపై కమిలిన దెబ్బల గాయాలు ఉన్నాయని, మెడపై కూడా గాయాలు ఉన్నాయని గమనించారు.

దర్యాప్తులో భాగంగా నిందితుడు నాగేంద్రబాబుని అధుపులోకి తీసుకొని విచారణ చేయగా పథకం ప్రకారమే హత్య చేశాడని, వివాహేతర సంబందాలకు అడ్డుగా ఉండటమే కాకుండా అధనపు కట్నం కావాలని, తనకు వారసుడు కావాలనే నెపంతోనే హత్యచేసానని పోలీసులకు వివరించాడు. అందుకు ఇంట్లోని పెద్దకుమారుడు చల్లా దిలీప్, తండ్రి చెన్నారావు లు విషయం తెలిసి ఉండికూడా హంతకునికి తోడ్పాటునందించడం పట్ల వారినికూడా అదుపులోకి తీసుకున్నట్లు పోలీస్ తెలిపారు. రెండురోజుల్లో అనుమానస్పద కేసును చేదించడం పట్ల అశ్వారావుపేట సిఐ బాలకృష్ణ, దమ్మపేట యసై శ్రావణ్‌కుమార్, తన సిబ్బందికి అభినందనలు తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## సైబర్‌నేరాలపై అప్రమత్తంగా ఉండాలి :ఎస్‌ఐ



**మధిర,ఏప్రిల్14ప్రభాతవార్త**

విద్యార్థులు, యువత ప్రస్తుతం అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని విజ్ఞానం కోసం సద్వినియోగం చేసుకోవాలని మధిర పట్టణ ఎస్‌ఐ సోమసతీష్‌కుమార్ కోరారు. శుక్రవారం పట్టణంలోని శ్రీనిధికాన్సెప్ట్ స్కూల్‌లో పాఠశాల అధినేత బట్టాఅంబన్‌బాబు ఆధ్వర్యంలోఏర్పాటుచేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎస్‌ఐ పాల్గొన్నారు. అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడుతూ సెల్‌ఫోన్‌ల వినియోగంలో బాగంగా ఉపయోగిస్తున్న ఇంటర్‌నెట్ సేవలతో విద్యార్థులు ఆన్‌లైన్ గేమ్స్ ఇతర అంశాలపై దృష్టిపెడుతున్నారని, వీటి ద్వారా సైబర్ నేరస్తులు మనకు తెలియకుండానే ఫోన్‌ద్వారా లింక్ అయిన బ్యాంక్ ఖాతాలనుండి నగదును చోరీచేస్తున్న సంఘటనలు అనేకమన్నారు. విద్యార్థులు,యువత సాంకేతికను సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉన్నత స్థితికి ఎదగాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు యత్నించాలని సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు వెంకట్‌గౌడ్ ఇఫ్తార్ విందు



**ఇల్లెందు, ప్రభాతవార్త :**

ఇల్లెందు మాజీ మున్సిపల్ ఛైర్మన్ మడత రమ, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మడత వెంకట్‌గౌడ్‌లు ఇల్లెందు పట్టణ ముస్లిం సోదరులకు రంజాన్ మాసం సందర్భంగా శుక్రవారం ఇఫ్తార్ విందు ఇచ్చారు. పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్లోని అయితా పంక్షన్‌హాల్‌లో ఇఫ్తార్ విందును ఘనంగా ఏర్పాటు చేశారు. పట్టణ, మండలానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యల వచ్చి విందును ఆరగించారు. ఈ సందర్భంగా వెంకట్‌గౌడ్‌ను ముస్లిం పెద్దలు పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఏటా రంజాన్ మాసంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఆనవాయితీ వస్తుందని దానిలో భాగంగా ఇఫ్తార్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. విందుకు వచ్చిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మంచిర్యాల సత్యాగ్రహ సభకు తరలిన కాంగ్రెస్ నాయకులు

**కామేపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :**

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా పాల్గొన్న మంచిర్యాల సత్యాగ్రహ సభకు కామేపల్లి జడ్పీటీసీ సభ్యులు,ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బానోత్ వెంకట ప్రవీణ్‌కుమార్ నాయక్,ఎంపీటీసీలు నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్‌నాయక్,కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి వెంకటేశ్వర్లు, దారావత్ సంత్య, భూక్యా హరి, బానోత్ చిన్న, ఆలోత్ మోహన్, మాలోత్ ప్రేమ్, వీరబాబు తదితరులు శుక్రవారం తరలివెళ్లారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పట్ల మోడీ సర్కార్ అనుసరిస్తున్న స్వార్థపూరిత రాజకీయాలను నిరశిస్తూ ప్రదర్శనను గ్రామాల్లో నిర్వహించిన అనంతరం పార్టీ జెండాలు,బ్యానర్లను చేతబూని సభకు వారు తరలివెళ్లారు.

**డాక్యుమెంట్స్ పోయినవి**

తేదీ :15-04-2023

నా క్లయింట్ దిరిశాల సమీరా తన భర్త దిరిశాల సత్యనారాయణ పేరున ఉన్న ఈ క్రింది స్థలమును కుటుంబ అవసరాల నిమిత్తం విక్రయించదలిచారు.
ఇట్టి స్థల డాక్యుమెంట్ నెంబర్ 6907 తేదీ : 13-04-2012, ప్లాట్ నెం॥ 48, సర్వేనంబర్ : 281/ అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ మరియు 282/ అ,ఆ,ఇ,ఈ,రు.రూ. స్థలం : వెలుగు మట్ల గ్రా॥, గొల్లగూడెం గ్రామ పంచాయతీ, ఖమ్మం అర్బన్ మం॥
ఇట్టి స్థలంపై ఎవరికైనా అభ్యంతరములు ఉంటే ఈ క్రింది నంబర్‌ను సంప్రదించగలరు.

చైతన్య, అడ్వకేట్
సెల్ : 9866662843




## చలివేంద్రం ప్రారంభం

చర్ల ప్రభాతవార్త:



చర్ల రఘు థియేటర్ రోడ్డులో పెద్దబావి ముందు గోరింట్ల హెయిర్ స్టైల్ షాపు వారు గోరింట్ల వెంకటేశ్వరరావు, గోరింట్ల శ్రీనివాసరావు అన్నదమ్ములు గత తొమ్మిది సంవత్సరాలుగా చలివేంద్ర కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం ఎండాకాలం సమయాల్లో పేద ప్రజల దాహం తీరుస్తూ డబ్బులు పెట్టి నీళ్లు కొనుక్కోలేని పదే ప్రజల కోసం ఈ చలివేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం చలివేంద్రాన్ని చర్ల మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాపుల కృష్ణ అర్జునరావు, చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సోయం రాజారావు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి అలం ఈశ్వర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తోటమల్ల వరప్రసాద్, యూత్ అధ్యక్షుడు కాకి అనిల్, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డి తాతారావు, ఇర్పా సూరిబాబు, కల్లూరి శ్రీను, తోటమల్ల రవి, కోంభతిన రాము, తడికల బుల్లెబ్బాయి, వందే మూర్తి, అంబోజి సతీష్, తడికల చంద్రశేఖర్, పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జి పంజా రాజు, ప్రజలు పాల్గొన్నారు.

## ఒక హృదయం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



ఒక హృదయం సోషల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. రాజ్యాంగ నిర్మాత, స్వతంత్ర సమరయోధుడు, సమాన హక్కుల ధీరుడు, మానవ సమసమాజ నిర్మాణ నిర్మాత, దూరాచారాలు లేని సమాజం నిర్మించిన దాత, ధర్మ శాస్త్ర పండితుడు, అర్థశాస్త్రవేత్త, తొలి న్యాయశాఖ మంత్రి ఇలా ఎన్నో సేవలందించిన మహానుభావుడని, టిఆర్ఎస్ ఐటీసీ యూనియన్ నాయకులు సానికొమ్ము శంకర్ రెడ్డి ప్రసంగించారు. అనంతరం సిపిఐ పార్టీ జిల్లా సమితి సభ్యులు పేరాల శ్రీనివాస్ అంబేద్కర్ జయంతి సందర్భంగా వృద్ధులకి బ్రెడ్స్, ఫ్రూట్స్ అందజేశారు. వరలక్ష్మి, శారద, ఆశ్రమ అధ్యక్షులు సంజీవరెడ్డి, ట్రెజరర్ పొన్నాల కవిత, కమిటీ సభ్యులు పి.రవళి, బిజ్జం బాలకృష్ణారెడ్డి, ఏ.రమేష్, కోటమర్తి శ్రీను, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో తులసమ్మతల్లి జాతర ప్రారంభం

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని లచ్చిగూడెం గ్రామంలో వెలసిన గ్రామదేవత తులసమ్మ తల్లి జాతర శుక్రవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. స్థానిక సర్పంచ్ చంటి సమక్షంలో గ్రామపెద్దలు సొందె చంచయ్య, దంపతులు జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో వేద పండితుడు రాఘవశర్మ ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. ఈ జాతరలో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పలువురు భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవర బాల చిరంజీవి, పలువురు గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రాభివృద్ధే కమ్యూనిస్టుల లక్ష్యం

**-మతతత్వ బిజేపికి వ్యతిరేకంగా పోరాడాలి**

**-ప్రజాపోరు.. ప్రజా చైతన్య యాత్రలో**

**-సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, ఐజేయు మాజీ జాతీయ అధ్యక్షుడు కె.శ్రీనివాసరెడ్డి**

భద్రాచలం/చర్ల ప్రభాతవార్త:




దేశ సమగ్రాభివృద్ధి మతతత్వ పార్టీలకు వ్యతిరేకంగా వామపక్షాలు నిరంతరం పోరాటలు సాగిస్తుందని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు ఐజేయు మాజీ జాతీయ అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి అన్నారు. సిపిఐ జాతీయ పార్టీ పిలుపు మేరకు తెలంగాణలోని 119 నియోజకవర్గాలోని ముప్పై మూడు జిల్లాల్లో ప్రజాపోరు, ప్రజా చైతన్య యాత్ర చేపట్టింది. ప్రారంభ సభ శుక్రవారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో నరేంద్ర మోడీ పాలన నియంతలా సాగుతుందని, సంపదను మొత్తం అంబానీ, అదానీలకు దోచిపెడుతుందని అన్నారు. సన్నకారు రైతులు నిరుపేదలకు కేంద్రం అమలు చేస్తున్న పథకాలు ఏ మాత్రం ఉపయోగం లేదన్నారు. ఎరువులు వంటగ్యాస్ వంటి వాటిపై సబ్సీడీలు ఎత్తివేయడంతో ప్రజలకు పెను భారంగా మారిందన్నారు. లాభాల్లో ఉన్న ఎల్ఐసీ సంస్థ మూలధనాన్ని అదాని కంపెనీలో పెట్టుబడి పెట్టించి నష్టపోయే విధంగా చేసిందన్నారు. బయ్యారం ఉక్కు పరిశ్రమను స్థాపిస్తామని చెప్పి పెడచెవిన పెట్టారని దుయ్యబట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏ మాత్రం ఉపయోగం లేదన్నారు. సిపిఐ చేపట్టిన ప్రజాపోరు ప్రజా చైతన్య యాత్రకు సిపిఎం, బీఆర్ఎస్ పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో బొల్లోజు అయోధ్య రావులపల్లి రాంప్రసాద్, విశ్వనాథం, బందెల నర్సయ్య, రావులపల్లి రవికుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు, అడ్డగర్ల తాతాజీ, నూపా పోతయ్య, నూపా తిరుపతి, పాల్వంచ రామారావు, కొంగూరి ఏసు తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రజాపోరు ప్రజాచైతన్య యాత్ర దుమ్ముగూడెం మీదుగా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్కు చేరుకోగా ..సీపీయం పార్టీ నాయకత్వం బాలనర్సా రెడ్డి, గద్దం స్వామి, బండారు శరత్‌బాబు,భీమవరపు వెంకటరెడ్డి, మర్లపాటి రేణుక తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కే.షాబీర్‌పాషా మాట్లాడుతూ.. రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతు ఉంటుందని, అదే విధంగా పేదలకు అవసరమైన సంక్షేమ పథకాలపై పోరాటం ఉంటుందని అన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు ప్రజలు సన్నందం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నారాటి ప్రసాద్, యార్లగడ్డ భాస్కరావు, రావులపల్లి రవికుమార్, కల్లూరు వెంకటేశ్వరరావు, ఆకోజు సునీల్‌కుమార్, కుంజా శ్రీనివాసరావు, పోతయ్య, బల్ల సాయికుమార్, అన్నగారుల తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏల సమస్యలను పరిష్కరించాలి

**-అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాలు సమర్పించిన వీవోఏలు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం వివోఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి జీ.పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏల ఉద్యోగుల సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ములకపాడు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి వివోఏలు వినతిపత్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు జీ.పద్మ మాట్లాడుతూ .. వీవోఏల సమస్యలు పరిష్కారం చేయాలని, అనేక పోరాటాలు సమ్మెలు చేసినప్పటికి ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదని అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తే అంబేద్కర్ స్ఫూర్తితోనైనా ప్రభుత్వంలో చలనం వచ్చి వివోఏల సమస్యలు పరిష్కరిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. పొదుపు సంఘాల నుండి కోట్ల రూపాయలు ఇప్పిస్తూ రికవరీ చేయిస్తూ డీఆర్డీఏ సెర్ప్ సంస్థను ముందుకు నడిపిస్తున్న వీవోఏలను ప్రభుత్వం గుర్తించడం లేదని ఆమె దుయ్యబట్టారు. వీవోఏలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ నెల 17 నుండి వీవోఏల సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మెకు సిద్ధమవుతున్నట్లు ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కొర్సా చిలకమ్మ, వివోఏ జిల్లా నాయకులు వెంకటేష్, కృష్ణవేణి, అరుణ, రాజేశ్వరి, కమల, భద్రమ్మ, జయ, కనకదుర్గ, తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

భద్రాచలం, ప్రభాతవార్త :



భారత రాజ్యాంగ రూపశిల్పి, న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా సామాజిక సంస్కర్తగా, భారతీయులకు పరిచయం అవసరంలేని పేరు అంతకంటే మిన్నగా రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర ఉన్నంతకాలం పదిలంగా ఉంటుందని, ఆయన ఎవరో కాదు భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్) డేవిడ్‌రాజు అన్నారు. శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఐటీడీఏ యూనిట్ అధికారుల సమక్షంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. అణగారిన వర్గాల సామాజిక, ఆర్థిక సాధికారత కోసం, జీవితాంతం తపించిన మహనీయుడు అంబేద్కర్ అని, అంటరానితనంపై ఆయన పూరించిన సమర శంఖం నేటికీ అగ్రజాలను పెళ్లిబూ కుతూనే ఉందని, దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని, కుల, మత రహిత ఆధునిక భారత దేశం కోసం అంబేద్కర్ తన జీవితకాలం పోరాటం చేశారని, దళితుల పట్ల నాడు ఉన్న వివక్షల రూపుమాపేందుకు అంబేద్కర్ చేసిన పోరాటం మరువలేనిదని ఆయన అన్నారు. కులాలు అనేది మనం సృష్టించు కొన్నత్రమని, ఎన్ని ప్రభుత్వాలు మారినా అంబేద్కర్ ఆశయాలు ఎవరు మార్చలేరని, బడుగు బలహీన వర్గాల హక్కులకు ఎలాంటి అవరోధాలు కలగకూడదని ఉద్దేశంతో వారికి ఖచ్చితమైన భరోసాని భవిష్యత్తు ఇచ్చేలా రాజ్యాంగాన్ని రూపొందించిన మార్గదర్శకుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని ఆయన పేర్కొన్నారు. అంబేద్కర్ ఈ దేశంలో జన్మించడం భారతజాతి చేసుకున్న అదృష్టమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని రమాదేవి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, డిఎంజె సిసి విజయ్‌కుమార్, ఎస్ఓ సురేష్‌బాబు, ఏసీఎం ఓ రమణయ్య, డిఎస్ఓ ప్రభాకర్‌రావు, డిటీఆర్ఓ‌ఎఫ్ఆర్ శ్రీనివాస్, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, ఐటీడీఏ కార్యాలయంలోని వివిధ విభాగాలకు చెందిన పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సత్యాగ్రహ సభకు బయలుదేరిన కాంగ్రెస్ శ్రేణులు

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :



పీపుల్స్ మార్చ్, హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా రాష్ట్రం మొత్తం పాదయాత్ర చేస్తున్న మల్లు భట్టి విక్రమార్క పాదయాత్ర మంచిర్యాల పట్టణం చేరుకున్న సందర్భంగా దేశంలో జరుగుతున్న అరాచకాలు, రాహుల్‌గాంధీపై బిజెపి చేస్తున్న కుట్రకు నిరసనగా సత్యాగ్రహ సభకు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సభకు ఎర్రుపాలెం మండలం నుండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బయలుదేరి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, కడియం శ్రీనివాసరావు, కోటపాడి పాండు రంగారావు, షేక్ జానీభాషా, దేవరకొండ శ్రీను, తల్లపురెడ్డి నాగిరెడ్డి, బాణవత్ శ్రీను, గూడేటి బాబురావు, నంద్రు జనార్ధన్, లింగాల నాగేశ్వరరావు, పతంగి గోపిరాజు, దేశపోగు రోశయ్య, చిన్న వెంకటేశ్వర్లు, దేవరకొండ అనిల్‌కుమార్, గట్టుగుండి వెంకటేశ్వర్లు, కోట వెంకయ్య, వల్లకుంట బాబు, యన్నం పిచ్చిరెడ్డి, కంభంపాటి లక్ష్మణరావు, తదితరులు బయలుదేరి వెళ్ళారు.

## నారాయణపురంలో ఆరోగ్య మేళా

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :



ఎర్రుపాలెం మండలం నారాయణపురం గ్రామంలో శుక్రవారం ఆరోగ్య ఉప కేంద్రం నందు డాక్టర్ వీరబాబు, వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో ఆరోగ్య మేళా ర్యాలీ చేశారు. అనంతరం పల్లె దవాఖానా డాక్టర్ శకుంతల మాట్లాడుతూ .. ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ 5వ వార్షికోత్సవం సందర్భంగా ప్రభుత్వం అందించే సేవలు, ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన హెల్త్ స్కీం యొక్క ఉపయోగాలు, ప్రభుత్వ సేవలు వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసుపల్లి వెంకటిరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ శకుంతల, ఎంపీటీసీ దోమందుల సామేలు, ఉప సర్పంచ్ వెంకట్రావమ్మ, సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి, పంచాయతీ సెక్రటరి శివకుమార్, ఆశాలు మల్లేశ్వరి, సంధ్యారాణి, అంగన్‌వాడీ టీచర్ పద్మ, సునీత, పంచాయతీ సిబ్బంది నరేష్, గోపాలకృష్ణ, నాగిరెడ్డి, పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు

బోనకల్, ప్రభాతవార్త :



ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు అని జడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం బోనకల్ మండలం రావినూతల గ్రామంలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొని ఆయన తనతో పాటు ఆశీనులైన పలువురికి ఇఫ్తార్ విందు అందించి రోజాను విరమింపజేశారు. అనంతరం వారితో కలిసి ఇఫ్తార్ విందు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రతి ఏడాది లాగే ఈ ఏడాది కూడా ఇఫ్తార్ విందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ పదేళ్ల కాలంలో రూ.12వేల కోట్లు ముస్లింల సంక్షేమం, అభివృద్ధికి ఖర్చు చేసిందని తెలిపారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనుషులంతా సోదర బావంతో ఉండాలన్నారు. ముస్లింలందరికి రంజాన్ మాసపు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చేబ్రోలు మల్లికార్జునరావు, మొదుగుల నాగేశ్వరరావు, షేక్ జానిమియా, మౌలాలి, నాయకులు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

బోనకల్, ప్రభాతవార్త :



డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలను బోనకల్ లోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ప్రముఖ వైద్యులు డా.కోట రాంబాబు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్యా సైదానాయక్, ఉపసర్పంచ్ రాఘవరెడ్డి, వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, భాగం నాగేశ్వరరావు, బండి వెంకటే శ్వర్లు, కోయినేని ప్రదీప్, దారగాని నారాయణ, బంధం తిరుపతిరావు, బీరెల్లి కృష్ణ, గుగులోతు రాములు, పుల్లకాండం నాగేశ్వరరావు, నంద్రు విజయరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి



బోనకల్, ప్రభాతవార్త :

ప్రైవేటు రంగంలో రిజర్వేషన్‌లు అమలు చేయాలని అసిస్టెంట్ ప్రొఫెసర్ అమరయ్య అన్నారు. కలకోట బస్టాండ్ ఆవరణలో శుక్రవారం యూత్ అధ్యక్షులు మాతంగి నరేంద్ర అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడారు. ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్‌లు అమలు చేసి బడుగు, బలహీన వర్గాల నిరుద్యోగులకు ఉపాధి కల్పించి ఆదుకోవా లన్నారు. అన్ని రంగాలు ఒకే సామాజిక వర్గాల చేతిలో ఉండటం ప్రజాస్వామ్యానికి మంచికి కాదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దామాల పుల్లయ్య, చరిత్ర అధ్యాపకులు బండి ప్రసాద్, సర్పంచ్ యంగల దయామణి, చరిత్ర అధ్యాపకులు బండి ప్రసాద్, సర్పంచ్ యంగల దయామణి, ఆంగ్ల అధ్యాపకులు సాల్మన్‌రాజ్, రసాయన శాస్త్ర లెక్చరర్ బండి సుధాకర్, మాజీ సర్పంచ్ సాల్మన్, పాస్టర్ సుంకర ఏసుబాబు, సెక్రటరి లక్ష్మీ, తోటపల్లి కోటి, బందెల ముత్తయ్య, తోటపల్లి వెంకటేశ్వర్లు, తోటపల్లి రాజశేఖర్, మాతంగి శ్రీను, మేకల అంజి, బరుగుల రాజేష్, వార్డు మెంబర్ బరుగుల రత్తమ్మ, అంగన్‌వాడీలు ప్రసాద్‌భాయి, యాకూబీ, నాగమణి, గ్రామ దీపికలు రాణి, నందిని, యూత్ సభ్యులు శంకర్, నరేందర్, కిరణ్, ఆకాష్, కౌషిక్, రాజేష్, రవీంద్ర, సురేష్, తరుణ్, అఖిల్, అశోక్, భరత్, శరత్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి శంకుస్థాపన



బోనకల్, ప్రభాతవార్త :

మండల పరిధిలోని చొప్పకట్ల పాలెం గ్రామంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. పల్లె ప్రపంచం అధినేత పల్లా కొండలరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మనకు రాజ్యాంగం అంటే ఒక పుస్తకం కాదని, మన బ్రతుకులు మార్చే రథం అంటూ, ఎన్నో కష్టాలను అవమానాలను ఎదుర్కొని సమాజంలో అసమానతను రూపుమాపి అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞాన జ్యోతులు వెలిగించి ఓటు అనే ఆయుధాన్ని మనకు ఇచ్చి రిజర్వేషన్‌లు కల్పించి చదువుతూనే సమాజ మార్పు జరుగుతుందని యువతను మెల్కొల్పిన మహానుభావుడని అన్నారు. ఈ కార్యక్రమంలో తన్నీరు పుల్లారావు, చలమల అజయ్, బండి శ్రీను, మండెపూడి గోర్కి, ఏసుపోగు నాగేశ్వరరావు, పరిటాల కొండలరావు, ఆవుల నాగేశ్వరరావు, దారెల్లి నెంబర్ వెంకటేశ్వర్లు, దారెల్లి కృపానందం, దారెల్లి రమేష్, బోడి కొండ, కోటపర్తి రామారావు, కోటపర్తి సురేష్, దారెల్లి కిషోర్, శ్రీను, మాగి బూసి, ముకేష్, సంజాల నిరంజన్‌రావు, దారెల్లి రాంబాబు, మేడి రవి, కుక్కల శ్యాం, దారెల్లి వెంకటేష్, సుతార్ మేస్త్రీ రాయల వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహావిష్కరణసభకు భారీగా బిఆర్ఎస్‌శ్రేణులు



మధిర,ఏప్రిల్14(ప్రభాతవార్త

తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో రాజ్యాంగనిర్మాత ప్రపంచం గౌరవించే మేధావి డా.బిఆర్.అంబేద్కర్ 125అడుగుల కాంశ్యవిగ్రహాన్ని ఆవిష్కరణసభకు శుక్రవారం మధిర నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్ళారు. దీనికోసం ఏర్పాటుచేసిన బస్‌సర్వీస్‌లను జడ్పీచైర్మన్ లింగాలకమల్‌రాజ్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మహోన్నత నేతకు జాతి గర్వించేలా ప్రపంచం కీర్తించేలా సమున్నత గౌరవాన్ని కల్పించేవిధంగా డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటుచేయడం భారతీయులందరికి గర్వకారణమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మొండితోకలత,వైస్‌పర్సన్ శీలంవిద్యాలత, కౌన్సిలర్‌లు వైవిఅప్పారావు,మాధురి, సొసైటిఛైర్మన్ బిక్కిప్రసాద్, కనుమూరివెంకటేశ్వరరావు,గద్దలనాని తదితరులున్నారు.




## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

బోనకల్ ప్రభాతవార్త :



మండల కేంద్రంలో గల బిఎస్పి పార్టీ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు బొర్రా ఉపేంద్ర సాహూ,మిరియాల నాగరాజులు పాల్గొని జెండా ఆవిష్కరించి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల ఉపాధ్యాక్షులు అంతోటి శివకృష్ణ మాట్లాడుతూ... భారతదేశానికి రాజ్యాంగం రచించి మార్గనిర్దేశం చేసిన ఘనత అంబేద్కర్‌కే దక్కుతుందని అన్నారు. భారత రాజ్యాంగమే మా మేనిఫేస్టో అని అన్నారు. ఈ కార్యక్రమంలో మధిర ఇన్‌ఛార్జీ పల్లెపోగు విజయ్, మధిర నియోజక వర్గ అధ్యక్షులు దారేల్లి రమేష్, ముదిగొండ మండల అధ్యక్షులు చిన్న రామయ్య, కనకపూడి కల్యాణ్, రఘు, చందు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రోజుల పాటు రైల్వే గేట్ మూసి వేత

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

ఎర్రుపాలెం మండలం కేంద్రంలో ఉన్న రైల్వే గేట్ 16 నుండి 21 వరకు థర్డ్‌లైన్ నిర్మాణ పనులు భాగంగా నిలిపివేయనున్నట్లు రైల్వే గేట్ మీదుగా వాహనాలు రాకపోకలు బంద్ చేస్తున్నట్లు 5 రోజుల పాటు నిలిపివేయబడుతున్నట్లు విజయవాడ డివిజన్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రకటనలో తెలిపారు. ఈ ఐదు రోజుల అన్ని రకాల వాహనాలు దారి మళ్ళించబడతాయని వాహనదారులు గమనించాలని సూచించారు.

## బీఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

ఎర్రుపాలెం, ప్రభాతవార్త :

స్థానిక బీఆర్ఎస్ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జన్మదిన వేడుకలను మండల పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల ఎంపీపీ దేవరకొండ శిరీష, మండల పార్టీ అధ్యక్షులు పంబి సాంబశివరావు, కార్యదర్శి ఎన్నం శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ షేక్ మస్తాన్‌వలిలు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో గోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్‌బాబు, మహిళా మండల అధ్యక్షురాలు పల్లి శిరీష, ఎస్సీ సెల్ ఇనపనూరి భాస్కరరావు, ఎర్రుపాలెం టౌన్ పార్టీ కార్యదర్శి షేక్ హుస్సేన్, ఎర్రుపాలెం ఆలయ కమిటీ చైర్మన్ శ్రీపాలశెట్టి తిరుపతిరావు, దేవరకొండ రవి, మండల కార్యనిర్వహణ కార్యదర్శి గొల్లపూడి కార్యదర్శి గొల్లపూడి యాకోబు, బీసీ నాయకులు తలుపుల విజయబాబు, మహిళా మండల కార్యదర్శి తమ్ముండ్రు సరోజిని, పులి నాగయ్య, సక్కుర్తి బాలకృష్ణ, సక్కుర్తి ప్రభాకర్‌రావు, మంద శ్యాంబాబు, మల్లవరపు బాలాజీ, అద్దంకి కోష్, అరిగెల నాగేశ్వరరావు, ఇనపనూరి బాబ్జీ, జ్వాల సురేష్, ముండ్రు మోహనం, బనగండ్లపాడు టీఆర్ఎస్ కార్యకర్తల, మామునూరు బీఆర్ఎస్ కార్యకర్తలు, కూరపాటి నాగేశ్వరరావు, బుడిగెల్లి ప్రకాష్, రావూరి వెంకటేశ్వరరావు, తదితర ముఖ్యనాయకులు, కార్యర్తలు, అనంతరం హైద్రాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల కాసే విగ్రహం ప్రారంభోత్సవానికి బయలుదేరారు.

## అళ్ళపాడు అంగన్‌వాడీలో సీమంతం

బోనకల్, ప్రభాతవార్త :

బోనకల్ మండల పరిధిలోని ఆళ్ళపాడు అంగన్‌వాడీ కేంద్రంలో సీమంతం కార్యక్రమానికి సర్పంచ్ తిరుపతిరావు పాల్గొని గర్భిణీలకు ఆశీర్వదించారు. ఈస దర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ .. ఇటువంటి సీమంతం కార్యక్రమం చేయడం పుట్టబోయే పిల్లలకు తల్లికి సంతోషకరమని తెలియజేసేందుకు తల్లి బిడ్డల క్షేమాన్ని 7/9 నెలలో ఈ కార్యక్రమాన్ని గుర్తించేందుకు చేసేందుకు అని ఈ కార్యక్రమాన్ని అరుదుగా కుటుంబసభ్యులు చేస్తారని, తల్లిదండ్రులను భాగస్వాములు చేసి అంగన్‌వాడీ కేంద్రాలలో సీమంతం చేయడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్‌లు గౌరమ్మ, పద్మహుసేన్‌బీ, ఆశా కార్యకర్తలు, కళావతి, రత్నకుమారి, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.




## సమసమాజ స్వాప్నికుడు అంబేద్కర్

జూలూరుపాడు, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:



సమసమాజ స్వాప్నికుడు, దళిత బహుజన వర్గాల ఆశాజ్యోతి, అంటరానితనంపై వివక్షలపై అలుపెరుగని పోరు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వైరా నియోజకవర్గ అభ్యర్థి బానోత్ విజయబాయి అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ లేళ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్, దుద్దుకూరి నరసింహారావు, నర్సనేని పుల్లారావు, యల్లంకి చిన్న నాగేశ్వరరావు, సాయల కృష్ణయ్య, దుద్దుకూరి వెంకటయ్య, పోతరాజు నాగరాజు, కోటా కుమార్ బాబు, కొడెం జోగారావు, మంద దేవేందర్, తాళ్లూరి లక్ష్మయ్య, వీరయ్య, పురుషోత్తపురం శ్రీను, శీలంశెట్టి భూపతిరావు, నర్సింహారావు, శ్రీకాంత్, యోహాన్, సురేందర్, నరేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

ములకలపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

మండలవ్యాప్తంగా బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ములకలపల్లి మండల కేంద్రంలో పొంగులేటి క్యాంపు కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అణగారిన వర్గాలను, బడుగు, బలహీన వర్గాలకు ఒక తాటిపైకి తేవాలని ఆనాడు రాజ్యాంగాన్ని రచించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మేకల వెంకన్న, తిరుపతిరెడ్డి, శెనగపాటి రవి, శ్రీరాముల నాగేశ్వరరావు, సురభి రాజేష్, వాసవీక్లబ్ అధ్యక్షుడు బిక్కుమళ్ల సుధాకర్, ఆదిమూలం యాదగిరి, యలమంచిలి సునీల్, గుంట్రు సాయి, కేతన్‌రెడ్డి, మోటా బాబి తదితరులు పాల్గొన్నారు.

**తిమ్మంపేటలో :** మండల పరిధిలోని తిమ్మంపేటలో బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను గ్రామస్తులు, పిల్లల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు పోతుగంటి క్రాంతి హాజరై మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నీ కూడా అంబేద్కర్ ఘనతను కొనియాడుతుంటే దేశంలో ఇంకా రాజకీయపరంగానే ఆయన్ను చూస్తున్నారని వాపోయారు. యువత, పిల్లలు ప్రతిఒక్కరూ అంబేద్కర్ గురించి తెలుసుకుని ఆయన ఆశయసాధనకు కృషిచేయాలన్నారు. అదేవిధంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తాండ్ర ప్రభాకర్‌రావు, బీఆర్ఎస్ నాయకులు తుర్రం శ్రీనులు వేర్వేరుగా జయంతి వేడుకలు నిర్వహించి అంబేద్కర్ ఆశయాలను పుణికి పుచ్చుకుని ప్రతిఒక్కరూ ఆశయ సాధనలో అడుగులు వేయాలని గుర్తుచేశారు. ఇలాంటి జాతీయ నాయకులు, మహనీయుల కార్యక్రమాలు చేయడానికి తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో రాయల శ్రీహరి, రాయల భాస్కర్, పల్లె రాములు, ఎర్ర సాయిలు, జలగం రవి, రాయల నారాయణ, యూత్ ఆర్ఎంపీ రాయల రాజేష్, రాయల స్వామి, రాయల నివాస్, సోయం నాగరాజు, ఆది, కదారి వెంకటేశ్వర్లు, ఫాస్టర్లు వినోద్, మోషే, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**జగన్నాథపురంలో :** మండల పరిధిలోని జగన్నాథపురంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పాలకుర్తి నాగభూషణం, చీరాల కృష్ణ, గుంటూరు ముత్తయ్య, మరీదు మారేశ్వరరావు, కనకం సత్యం, బండ్ల సుధాకర్, సురేష్, దుర్గారావు, చంటి, మాన్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియాలో ఘనంగా అంబేద్కర్ జయంతి

కొత్తగూడెం, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:



సింగరేణి కొత్తగూడెం ఏరియా రుద్రంపూర్‌లో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఏరియా ఇంచార్జి జీఎం ఎన్. సుదాకర్‌రావు ముందుగా రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఎస్సీ,ఎస్టీ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆతోటి నాగేశ్వరరావు, సింగరేణి ఎస్సీ,ఎస్టీ లైజన్ ఆఫీసర్లు సమక్షంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్‌లలో అంబేద్కర్ జయంతి వేడుకలు జరిగాయి. ఆర్సీవోఏ క్లబ్‌లో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే ఇప్పుడు మనకు ఎంతో విలువైందని, ఆయన చూపిన మార్గంలో పయనించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, బుడగం రామకృష్ణ, ఏజీఎం సివిలన సూర్యనారాయణ, ఏజీఎం పర్సనల్ సామ్యూల్ సుధాకర్, ఇంచార్జి ఎస్వోటు జీఎం కోటిరెడ్డి, పీవీకే 5, వీకే 7 ఏజెంట్ రవీందర్, డీజీఎంలు వెంకటేశ్వర్లు, యోహాన్, సదానందం, వెంకటస్వామి, అంకుష్, హీరాలాల్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు న్యాయం చేయాలి

కొత్తగూడెం మున్సిపాలిటీ, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:



తెలంగాణ ప్రభుత్వం పేదలకు క్రమబద్దీకరణ పట్టాలు జారీ చేసేందుకు 76 జీవోను విడుదల చేస్తే అట్టి పట్టాలపై తహసీల్దార్ డబ్బులు ఇచ్చిన వారికే పట్టాలు జారీ చేస్తున్నారు. మిగతా వారికి రిజెక్టు చేయడం జరిగింది. ఈ విషయంపై ప్రజలు అడిగితే టీమ్ రిజెక్టు చేసింది మాకు తెలియదు అని తహసీల్దార్ నిర్లక్ష్య సమాధానం ఇస్తున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షుడు లక్ష్మణ్ అగర్వాల్ తెలిపారు. కలెక్టర్ అండదండలతో తహసీల్దార్ ఉండటమే దీని ముఖ్య కారణం. కలెక్టర్‌కు ప్రజలు ఇప్పటికే దరఖాస్తు చేసినా వాటికి కారణం లేకుండా అధికారులు రిజెక్టు చేయడం వల్ల మేము ఎన్నిమార్లు ఇలా డీడీలు కట్టాలని అడిగితే నిర్లక్ష్య సమాధానాలు చెప్తున్నారు. డబుల్‌బెడ్‌రూంలో జరిగిన అవకతవకల్లో భాగంగా ఇక్కడ వచ్చిన నూతన తహసీల్దార్ పూర్వంలో చేసిన ధరఖాస్తులను అకారణంగా రిజెక్టు చేశారు. ఈ క్రమబద్దీకరణ పట్టాల కోసం ప్రజలు గత 25 సంవత్సరాల నుంచి వేచి చూస్తున్నారు. కానీ అప్పటి సమయంలో కట్టుకున్న ఇళ్లు శిధిలావస్థలో ఉండటంతో చిన్న చిన్న గదులు కట్టుకొని ఉన్న వారికి కూడా పట్టాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలి. తమకు న్యాయం చేయాలని కోరారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:



లక్ష్మీదేవిపల్లి ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ భూక్యా సోనా పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. దళిత బహుజన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయులు అస్థిత్వ ఉద్యమాలకు దశాదిశలను చూపిన స్ఫూర్తి ప్రదాత అని కొనియాడారు. ఎంపడీవో రామారావు, సూపరింటెండెంట్ అంకుబాబు, గౌరవ ఎంపీటీసీలు తేజావత్ భద్రమ్మ, భూక్యా స్వాతి, ఈసీ, ఆఫీస్ స్టాఫ్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్న ఆర్ఎస్ఎస్, బీజేపీ

ములకలపల్లి, ఏప్రిల్ 14 ప్రభాతవార్త :

మతోన్మాద బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు అంబేద్కర్ ఆశయాలను సమాధి చేస్తున్నాయని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ముదిగొండ రాంబాబు, సీఐటీయూ మండల కన్వీనర్ నిమ్మల మధులు అన్నారు. శుక్రవారం ములకలపల్లిలోని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ అంబేద్కర్ భారతీయ న్యాయకోవిదుడు, రాజకీయ నేత సంఘ సంస్కర్త, సామాజిక ఉద్యమ నాయకుడని, కుల నిర్మూలనకు ఆయన చేసిన కృషి మరువలేనిదని, భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తిగా అభివర్ణించారు. ఆయన ఆశయాలకు కేంద్రంలోని బీజేపీ మతోన్మాదులు, ఆర్ఎస్ఎస్ బాధ్యులు తూట్లు పొడుస్తున్నారని, మనువాదుల దాడుల నుంచి రాజ్యాంగ విలువలను, లౌకిక ప్రజాస్వామ్యాన్ని, దేశసంపదను రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు పొడియం వెంకటేశ్వర్లు, తన్నీరు శ్రీకాంత్, బీబినేని శివ, దినేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే ప్రజల కష్టాలు తొలగుతాయి

**- ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలి**

**- హాత్ సే హాత్ అభియాన్ జోడో యాత్రలో ఎడవల్లి**

పాల్వంచ, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజల కష్టాలు తొలగుతాయని, మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ పిలుపునిచ్చారు. మండలంలోని కొత్త సూరారం, పాత సూరారం, కోయగుంపు గ్రామాల్లో శుక్రవారం హాత్ సే హాత్ జోడో అభియాన్ యాత్రను ఆయన చేపట్టారు. గ్రామాల్లో తిరుగుతు మంచినీటి సమస్య, రోడ్లు, విదునయత్ స్తంభాలు ప్రమాదంగా ఉన్నాయని, బంగారు తెలంగాణ తాగునీరు, సాగు నీళ్లు కరువయ్యాయని, మిషన్ భగీరథ కోసం ఇష్టారీతిగా తీసిన గోతులు తప్ప గుక్కెడు నీళ్లు రావడం లేదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో విద్యుత్ రంగం ఎంతో అభివృద్ది సాధించిందని, కానీ ఇప్పుడు సరైన విద్యుత్ స్తంభాల నిర్వహణ లేదని, కేసీఆర్ సేద తీరడానికి ఆకాశ హర్మ్యాలు నిర్మించుకుంటు న్నారని, సామాన్య జనం నడవటానికి ఉండటానికి కూడా రోడ్లు, ఇండ్లు లేవని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలకు ప్రజలు బుద్ది చెప్తారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. అనంతరం కరపత్రాలు పంపిణీ చేశారుర. నూకల రంగారావు, పైడిపల్లి మనోహర్, కొండం వెంకన్న గౌడ్, బత్తుల వెంకటేశ్వరరావు, చంద్రగిరి సత్యనారాయణ, చంటి, చాప రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఖ్యాతి భారతదేశ దిక్సూచి అంబేద్కర్

**- ఘనంగా అంబేద్కర్ జయంతి**

కొత్తగూడెం, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త: ప్రపంచ ఖ్యాతి, భారతదేశ దిక్సూచి మహోజ్ఞాని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని సింగరేణి కార్పోరేట్ ఏరియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హెడ్డాఫీస్ న్యూ కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో డైరెక్టర్ (పీపీ) వెంకటేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ గారి అంబేద్కరిజంలో ముఖ్యంగా లిబర్టీ, ఈక్వాలిటీ, ప్రటర్నిటీ, డెమోక్రసీ అనే ముఖ్యమైన సూత్రాలపై ఈ సమాజాన్ని ముందుకు




తీసుకెళ్లగలిగితే ఈ సమాజంలో ఎవరు కూడా వివక్షతకు గురికాకుండా అందరూ కూడా సమానమైన ఫలాలను పొందడానికి ఆస్కారం ఉంటుందని అన్నారు. వక్తలు చెప్పినట్లుగా పే బ్యాక్ టు సొసైటీ నినాదంతో ప్రతీ ఒక్కరూ విద్యను మరి ఒకరు లేదా ఇద్దరికైనా పంచితే వారి వల్ల సమ సమాజం నిర్మాణంలో పాటుపడిన వారమవుతామని చెప్పారన్నారు. అనంతరం జరిగిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు అందించారు. సహపంక్తి భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో జీఎం పర్సనల్ బసవయ్య, కార్పోరేట్ జీఎంలు దామోదర్‌రావు, సీఎంవో బీహెచ్ వెంకటేశ్వరరావు, శశిధర్‌రాజు, లైజన్ ఆఫీసర్లు కృష్ణయ్య, మాల కొండయ్య, అంతోటి నాగేశ్వరరావు, బి.నాగేశ్వరరావు, బానోత్ కర్ణ, ఒడెలు, పి.శంకర్ తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

కొత్తగూడెం, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాల్వంచ, కొత్తగూడెం పట్టణాల్లో పలు సెంటర్లలో జరిగిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొని అంబేద్కర్‌కు నివాళులర్పించారు. బాబూక్యాంప్‌లోని అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొని అక్కడ ప్రజలకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. మైనింగ్ ఏరియాలో ఆర్‌సీహెచ్‌పీలో జరిగిన అంబేద్కర్ ఉత్సవాల్లో పాల్గొని భోజనాలు వడ్డించారు. బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

పాల్వంచ, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:



బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో ఉన్న ఆయన విగ్రహానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు కోనేరు సత్యనారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

జూలూరుపాడు, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త: విశ్వవిజ్ఞాని, రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని జూలూరుపాడు మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బీఆర్‌ఎస్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు, సామాజిక ప్రజా సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పలూమాలలు వేసి నివాలులర్పించారు. భారత రాజ్యాంగంలో స్వేచ్ఛ, సమానత్వం, ప్రజా స్వామ్యం, సామాజిక న్యాయంతో ఆర్థిక అసమానతలు లేని భారతదేశం పరితపించిన గొప్ప దార్శనీకుడు అంబేద్కర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ వైరా నియోజకవర్గ



నాయకుడు ఆరెం రామయ్య, బీఆర్‌ఎస్ నాయకులు భుక్యా దేవీలాల్, జర్నలిస్టులు మోదుగు ప్రభాకర్, తంబర్ల పుల్లారావు, ఆదారం, సుగుణారావు, కొలిపాక వెంకటేశ్వర్లు, మందా బాబు, నర్సింహారావు, సిద్దిక్, షఫీ, బడెన్, రత్న, కత్తి వెంకటేష్, రమేష్, గోసి, ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా మాలమహానాడు అధ్యక్షుడు పూల రవీందర్ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాలుర్పించారు. అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌లో, రామవరం, గౌతంపూర్, రుద్రంపూర్, త్రీ ఇంక్లైన్, పోస్టాఫీస్ సెంటర్లలో మాల మహానాడు ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవరావు, సల్లామ్ శంకర్, గుడివాడ రాము, దాసరి అశోక్, బడికల పుష్పలత, భాగ్యలక్ష్మీ, గందం కల్పన, లావణ్య, సారిక, శివ, ఒడెలు, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

చుంచుపల్లి, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:



చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతిలు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పి ంచారు. దేశం అంతటా అంటరానివారిని, మతపరమైన మైనార్టీలను రక్షించేది లక్ష్యంతో అనేక ప్రచారాలకు నాయకత్వం వహించారని అన్నారు. ఎంపీవో గుంటి సత్యనారాయణ, జూనియర్ సహాయకులు ఎస్‌కే రఫీ, పావని, కృష్ణవేణి, అంబికా దేవి, కార్యాలయం సిబ్బంది వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మహిళల పక్షపాతి అంబేద్కర్

**- బీఎస్పీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి**

పాల్వంచ, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:



దేశంలో సగ భాగమైన మహిళలకు విద్య, ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పించిన మహిళల పక్షపాతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని బహుజన్ సమాజ్‌పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని పార్టీ కార్యాలయం ఎదుట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చట్ట సభల్లో స్త్రీలకు రిజర్వేషన్లు కావాలని హిందూ కోడ్ బిల్లు పెడితే అప్పటి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించిందని, అందుకు నిరసనగా ఆయన తన మంత్రి పదవికి రాజీనామా చేసి మహిళా పక్షపాతిగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్‌కుమార్, కోలా మల్లికా, కేతిని కుమారి, మార్తమ్మ, ఎర్రంశెట్టి రాజేశ్వరి, సరోజ పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

కొత్తగూడెం టౌన్, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త:



రాజ్యాంగాన్ని కాపాడి పూర్తి స్థాయిలో అమలు పర్చడమే బీఎస్పీ లక్ష్యం అని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం అంబేద్కర్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా బీఎస్పీ 39వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సాయి, నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, చెనిగరపు నిరంజనీకుమార్, మాలవత్ పూర్ణ పాల్గొన్నారు.



## సొసైటీ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి

చుంచుపల్లి, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త: మండలంలోని హౌసింగ్‌బోర్డులో ఉన్న సొసైటీ కార్యాలయంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు పాల్గొని అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. సొసైటీ ఉపాధ్య క్షుడు కూచిపూడి జగన్నాథరావు, ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, పండ్ల సారయ్య, సొసైటీ డైరెక్టర్లు బండి అమృతరావు, పాల్గొన్నారు.

# కేటీపీఎస్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి

పాల్వంచ కేటీపీఎస్, ఏప్రిల్ 14 - ప్రభాతవార్త: కేటీపీఎస్ 5,6 దశల్లో భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. సీఈ వి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాలులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్ స్ఫూర్తితో ఇంజనీర్లు, కార్మికులు పనిచేసి సంస్థకు, రాష్ట్రానికి మంచిపేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అంబేద్కర్ ఆనాడు సమాజానికి, స్త్రీలకు జనోధరణకి, అంటరానితనం నిర్మూలనకు, వితంతువులకు చేసిన సేవలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సీఈతో పాటు ఎస్ఈలు సత్యనారాయణ, జీవీ ధర్మారావు, కృష్ణ, మెక్షవీర్, రామారావు, ఎస్‌పీఎఫ్ ఆర్ఐ చంద్రశేఖర్, వెల్ఫేర్ ఏడీఈ భాగం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళి



మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్14: భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం మణుగూరులో ఘనంగా నిర్వహించారు. తొలుత మణుగూరు అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి మండలంలోని ఆయా పార్టీల, అసోసియేషన్ల నాయకులతోపాటు మాదిగల ఐక్య వేదిక, ఎమ్మార్పిఎస్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, ఆదివాసీ గిరిజన, దళిత సంఘాల నాయకులు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. అనంతరం ఆయా పార్టీల, సంఘాల, అసోసియేషన్ల నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచారన్నారు. యువత అంబేద్కర్ చూపిన మార్గంలో నడవాలన్నారు. మన దేశానికి ఒక దిశను చూపిన మహోన్నతమైన వ్యక్తి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని అందరూ అంబేద్కర్ ఆశయాల కోసం కలిసి ముందుకు నడవాలన్నారు. అనగారిన వర్గాలకు అంబేద్కర్ దేవుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల, అసోషియేషన్ల, దళిత, గిరిజన, ఉద్యోగ, ఉపాధ్యాయ, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి



పినపాక ప్రభాతవార్త: మండల వ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను పలువురు అధికారులు, కుల సంఘాల నాయకులు, పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఉప్పాక గ్రామంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావుచే ఆవిష్కరించబడిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఏడూళ్ళ బయ్యారంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద మండల మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడికొండ రామకృష్ణ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, ఏడూళ్ళ బయ్యారం సబ్ ఇన్స్పెక్టర్ నాగుల్ మీరా ఖాన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఫలాలను భారతదేశంలోని ప్రతి పైరుడికి కుల, మతాలకు అతీతంగా సమన హక్కులను, విధులను అందించడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలలోనే ప్రత్యేక గుర్తింపు పొందినదని అన్నారు. దేశంలోని ప్రతి పౌరుడు తమ హక్కులను కాపాడుకుంటూ ఎదుటి వారి హక్కులకు భంగం కలిగించకుండా బాధ్యతగా మెలగాలని ప్రభుత్వ ఫలాలు అణగారిన బడుగు బలహీన వర్గాలకు పారదర్శకంగా అందేలా చూడాలని, తద్వారా దేశంలని ప్రతి పౌరుడుతోపాటు దేశ అభివృద్ధి కూడా జరుగుతుందని రాజ్యాంగం ద్వారా బి.ఆర్.అంబేద్కర్ తెలియజేశారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు, మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి గుడికొండ రామకృష్ణ, డివిజనల్ అధ్యక్షులు చీకటి రఘు, డివిజనల్ సహాయ కార్యదర్శి గోద సర్వేష్, డివిజనల్ ప్రధాన కార్యదర్శి నక్క ప్రశాంత్, డివిజన్ ఉపాధ్యక్షుడు కోడి రెక్కల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి దాసరి రవికుమార్, కృష్ణ, మండల యూత్ అధ్యక్షులు మున్న, మండల ప్రధాన కార్యదర్శి నల్ల సాంబ, మండల సహాయ కార్యదర్శి భానుపల్లి బాలకృష్ణ, మండల కార్యదర్శి నల్ల నరేష్, పలు పార్టీలకు చెందిన నాయకులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో ఘనంగా డా.బీ.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు



భద్రాచలం, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ జయంతి వేడుకలను వివిధ రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో, స్వచ్ఛంద సేవా సంఘాల ఆధ్వర్యంలో, కులసంఘాల ఆధ్వర్యంలో, యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడుతూ నేటి యువత అంబేద్కర్ బాటలో నడవాలని, ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి కుంజా సత్యవతి, మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్‌రావుల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆనందనిలయంలోని విద్యార్థులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. టీఎన్‌జీవోస్ కార్యాలయం నందు ప్రెసిడెంట్ డెక్కా నరసింహారావు, ప్రధాన కార్యదర్శి గగ్గూరి బాలకృష్ణల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘననివాళులు అర్పించారు. భద్రాచలం పట్టణ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు డా.తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో బీ.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మాలమహానాడు జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్‌రాజ్ ఆధ్వర్యంలో స్థానిక సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా పలువురు యూనియన్ నాయకులు, కార్మిక సంఘాలు, వివిధ పార్టీల నాయకులు ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు.



## రేషన్ షాపు ద్వారా 12 నిత్యావసర సరుకులు అందించాలి

### -సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు 12 రకాల నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలని సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథ అనుబంధం ప్రగతి శీల మహిళా సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మండల పరిధిలోని చిన్ననల్లగూడెం గ్రామంలో ఆ పార్టీ నాయకుడు కొర్సా రామిశెట్టి సమక్షంలో వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కెచ్చెల రంగారెడ్డి మాట్లాడుతూ .. టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మాట తప్పిందని ఆయన దుయ్యబట్టారు. ఆ పార్టీ మండల కార్యదర్శి సాయన్న, వీరభద్రం, ముద్దరాజు, శంకర్, కొమరంబాబు, కణితి శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న అంబేద్కర్ అందరివాడు

### -జిసిసి డిఎం విజయ్‌కుమార్



భద్రాచలం ప్రభాతవార్త: భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరివాడని భద్రాచలం జిసిసి డివిజన్ మేనేజర్ విజయ్‌కుమార్ అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దా పిచ్చయ్య ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ జయంతి కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన జీసీసీ డిఎం విజయ్‌కుమార్ రచించడం ద్వారా అందరివాడు అయ్యాడని, కానీ కొంతమంది అంబేద్కర్‌ని కొందరి వాడిగా పరిమితం చేయడం తగదన్నారు. అంబేద్కర్ ఆలోచన ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిసిసి భద్రాచలం మేనేజర్ దావీదు, మహాజన సోషలిస్ట్ పార్టీ నాయకులు అలవాల రాజా పెరియార్, ప్రముఖ అంబేద్కరిస్ట్ ఈటె రాజేశ్వరరావు, విద్యుత్ ఉద్యోగుల సంఘం నాయకులు భీంపాక పెదరాజు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చాట్ల రవికుమార్, దళిత విద్యార్థి సంఘం నాయకులు ముద్దా రోహిత్, రాయల రవికిరణ్, ముద్దా మహేష్‌బాబు, దున్న ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



బూర్గంపహాడ్ ప్రభాతవార్త: అంబేద్కర్ జయంతి వేడుకలను బూర్గంపహాడ్ శ్రీ కృష్ణ యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువత, పిల్లలు, పెద్దలు సమావేశం అయ్యి అంబేద్కర్ దళితుల కోసం చేసిన త్యాగాలను మరొక్కసారి గుర్తు చేసుకున్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా అంబేద్కర్ కృషి పట్టుదలను పెద్దలు వివరించారు. అనంతరం యువత భారీగా తరలి వచ్చి ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పాలభిషేకం చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# దేశభక్తి ముసుగులో సంపదను దోచుకుంటున్న బిజేపీ

**-సీపీఐ ఆధ్వర్యంలో దుమ్ముగూడెంలో కొనసాగిన ప్రజాచైతన్య యాత్ర**

**-లక్ష్మీనగరంలోని భారీ బహిరంగ సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా**

**-కేంద్రంపై దుయ్యబట్టిన వైనం**

**-ప్రజాచైతన్య యాత్రకు మద్దతు తెలిపిన మాజీ ఎంపీ మిడియం బాబురావు**




*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దేశభక్తి ముసుగుతో కేంద్రంలో ఉన్న బిజేపీ ప్రభుత్వం భారత దేశ సంపదను దోచుకుంటుందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్‌పాషా కేంద్ర ప్రభుత్వ వైఖరిని దుయ్యబట్టారు. సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాచైతన్య యాత్ర శుక్రవారం చర్ల మండలంలో ప్రారంభం దుమ్ముగూడెం మండలంలోని పర్ణశాలకు చేరుకోగానే సీపీఐ శ్రేణులు అభిమానులు ప్రజాచైతన్య యాత్రకు ఘనస్వాగతం పలికారు. అనంతరం పర్ణశాల నుండి ర్యాలీగా కొనసాగిన ప్రజా చైతన్య యాత్ర మండల కేంద్రం లక్ష్మీనగరానికి చేరుకుని భారీ బహిరంగ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ మండల కార్యదర్శి రావులపల్లి రవికుమార్ అధ్యక్షతన జరిగిన సభలో ఎస్కె సాబీర్‌పాషా పాల్గొని మాట్లాడుతూ .. దేశ సంపదను బిజేపీ ప్రభుత్వం కార్పొరేట్‌లకు కట్టపెడుతుందని ఆయన దుయ్యబట్టారు. దేశ భక్తులుగా చెలామణి అవుతున్న బిజేపీ స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక్క చెమట చుక్క కూడా కార్చలేదని ఆయన దుయ్యబట్టారు. ప్రజల్లో మత విద్వేషాలు రెచ్చగొట్టి ప్రజల మనోభావాలతో చెలగాటం ఆడుతుందని ఆయన అన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, అధానీలకు కట్టబెడుతూ ప్రజల సొమ్మును దోచిపెడుతుందని రానున్న



రోజుల్లో ప్రజలు బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్ర అవలంభిస్తున్న వైఖరి వల్ల నిత్యావసర ధరలు, డీజిల్, పెట్రోల్, ధరలను భారీగా పెంచుతూ సామాన్య ప్రజలపై పెను భారం మోపుతుందని ఆయన అన్నారు. 2014లో ఆదానీ ఆస్తుల విలువ రూ.16వేల కోట్లు ఉండగా 2022 నాటికి రూ.11.55 లక్షల కోట్లు ఎలా వచ్చిందని ఆయన ప్రశ్నించారు. దేశంలో రైతులకు వ్యతిరేక చట్టాలను తెచ్చి రైతుల నడ్డీ విరిచిన ప్రభుత్వం బిజేపీదేనని ఆయన ఎద్దేవా చేశారు. బడుగు, బలహీన వర్గాలు, రైతులు, మహిళల అభివృద్ధి కోసం సీపీఐ ఆధ్వర్యంలో నిరంతరం పోరాటం నిర్వహిస్తుందని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో సీపీఐ, సీపీయం పార్టీలు ఏకమై మోడీ పాలనకు స్వస్తి పలికే విదంగా కార్యచరణ రూపొందిస్తున్నాయని, రాష్ట్రంలో అధికార టీఆర్ఎస్ పార్టీతో వామపక్షాలు పొత్తు ఉన్నప్పటికి ప్రజా సమస్యలుపై నిరంతరం పోరాటాలు కొనసాగిస్తామని ఆయన ప్రజలకు తెలిపారు.

**-ప్రజా చైతన్య యాత్రకు సీపీయం మద్దతు**

సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలంలో శుక్రవారం కొనసాగిన ప్రజా చైతన్య యాత్రకు సీపీయం పార్టీ మద్దతు తెలిపింది. ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మాజీ ఎంపీ మిడియం బాబురావు, సీనియర్ నాయకుడు మర్మం చంద్రయ్య, యాత్రకు మద్దతు తెలుపుతూ భారీ బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్, అయోధ్య, ముత్యాల విశ్వనాధం, ఏపూరి బ్రహ్మం, నరాట ప్రసాద్, కల్లూరి వెంకటేశ్వరరావు, కొండా శ్రీనివాసరావు, రావులపల్లి పృధ్వీ, కిలిమి ఎల్లారెడ్డి, నోముల రామిరెడ్డి, తాటిపూడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

**-పలు కుటుంబాలు సీపీఐలో చేరిక**

సీపీఐ నిర్వహించిన ప్రజాచైతన్య యాత్ర సందర్భంగా మండలంలోని చిన్నకమలాపురం, బండారుగూడెం గ్రామాలకు చెందిన సుమారు 25 కుటుంబాలు వివిధ పార్టీల నుండి సీపీఐ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకుడు రావులపల్లి రాంప్రసాద్ ఆ కుటుంబాల సభ్యులకు పార్టీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.




## రేణుకా చౌదరి వ్యాఖ్యలపై ధ్వజమెత్తిన బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు

*ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*

బీఆర్ఎస్ పార్టీ, రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌పై మాజీ మంత్రి రేణుకా చౌదరి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. శుక్రవారం వీడీవోస్ కాలనీలోని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, ఏఎంసీ చైర్మన్ శ్వేత, కార్పొరేటర్లు కొత్తపల్లి నీరజ, పల్లారోజ్ లీనా, రుద్రగాని శ్రీదేవి, తోట ఉమారాణి, ప్రశాంతలక్ష్మి, రమాదేవి, లక్ష్మి, రోహిణి, అమృతమ్మ, చంద్రకళ, శ్రావణి, కమల, శిరీష, రాధ, శోభారాణిలు మాట్లాడుతూ.. రేణుకా చౌదరి రెండుసార్లు పార్లమెంట్ సభ్యురాలిగా, పర్యాటకశాఖ మంత్రిగా ఉండి జిల్లాకు చేసిందేమీ లేదన్నారు. చీమలపాడులో జరిగిన ఘటన ప్రమాదవశాత్తు జరిగిందని, ఘటనపై తక్షణమే స్పందించి క్షతగాత్రులకు తక్షణ వైద్య చికిత్సలు అందించి, ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్నవారిని హైదరాబాద్ తరలించిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌పై విమర్శలు చేయడం బాధాకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వకపోయినప్పటికీ జిల్లాకు మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదని, అనవసర వ్యాఖ్యలు చేస్తూ పోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.



## ఘనంగా అంబేద్కర్ జయంతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను వివిధ పార్టీల నాయకులు సంఘాలు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బహుజన సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండల శాఖ ఆధ్వర్యంలో ములకపాడు గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బహుజన సమాజ్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా నిర్వహించారు. అలాగే దళిత శక్తి ప్రోగ్రాం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సీపీయం పార్టీ ఆధ్వర్యంలో మాజీ పార్లమెంట్ సభ్యుడు మిడియం బాబురావు, దుమ్ముగూడెం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. దుమ్ముగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు లంకా శ్రీనివాసరావు, ములకపాడు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలంలోని పలు గ్రామాలలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. బిజేపీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని నడికుడి గ్రామంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం శేఖర్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు ఘనంగా నివాళులర్పించిన చర్ల మండల కాంగ్రెస్ కమిటీ

*చర్ల ప్రభాతవార్త:*

రాజ్యాంగ శిల్పి బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చర్ల మండలంలోని అంబద్కేర్ విగ్రహానికి చర్ల మండల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రముఖ భారతీయ న్యాయవాదిగా ఉన్నారని, ఆర్ధిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా ఉన్నారని, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడని తెలిపారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఉన్నారని, రాజ్యాంగాన్ని నిర్మించిన మహానుభావుడని కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను సాధిస్తూ ఆయన అడుగుజాడల్లో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఇర్ప శాంత, ఎంపీపీ గీదా కోదండ రామయ్య, ఎంపీటీసీలు మడకం పద్మ, స్వామి, జ్యోతి, సర్పంచ్‌లు రాధా, రూంజా రాజా, జోగారావు, సల్మాన్‌రాజు, పుల్లరావు, ఇర్ప శ్రీను, కణితి రజని లక్ష్మి, సుధకార్, కొప్పుల రామకృష్ణ, యలం రమేష్, చరణ్, పండు, కొప్పుల తిరుపతి, యూత్ కాంగ్రెస్ నాయకులు అలవాల మహేష్ నాయుడు పాల్గొన్నారు.



## ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

*ఖమ్మం, ఏప్రిల్ 14 ప్రభాతవార్త:*

సామాజిక సమానత్వ స్ఫూర్తి ప్రధాత, విశ్వ విజ్ఞాన మూర్తి, రాజ్యాంగ రూపశిల్పి, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలు భావితరాలకు మార్గదర్శకమని ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్‌బాబు అన్నారు. శుక్రవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పలువురు జర్నలిస్టులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు అంబేద్కర్ సేవలను కొనియాడారు. టీయూడబ్ల్యూజే (టీజెఎఫ్) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి సూచన మేరకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రెస్‌క్లబ్‌లో అట్టహాసంగా జరిగాయి. టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు టి.ఎస్. చక్రవర్తి, ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, కోశాధికారి బిక్కి గోపి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరిశ అశోక్, ప్రెస్ సహాయ కార్యదర్శి జీవన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, నాయకులు రోశిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.






## ఘనంగా డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 132వ జయంతివేడుకలు

అశ్వాపురం,ఏప్రిల్14,ప్రభాతవార్త.



భారత రాజ్యాంగ రచయిత,బారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ 132వ జయంతివేడుకలను శుక్రవారం మండలప్రజలు ఘనంగా నిర్వహించారు. అశ్వాపురం,మల్లెలమడుగులో వున్న అంబేద్కర్ విగ్రహాలకు ఎంపీపీ ముత్తినేని సుజాత ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.భారజల కర్మాగార ఉద్యోగులు అశ్వాపురం సెంటర్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించి అనంతరం అన్నదానం నిర్వహించారు.మొండికుంటలో సర్పంచ్, ఉపసర్పంచ్ మర్రి మల్లారెడ్డి,మేడవరపు సుధీర్ ఆధ్వర్యంలో ఉపాది కూలీలతో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి,ఎండలో పనిచేస్తున్న కూలీలకు మజ్జిగ,ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందజేశారు.భారతీయ జనతా పార్టీ మండలకమిటి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. నెల్లిపాక ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి,మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్, మల్లెలమడుగు మాజీ సర్పంచ్ సర్గం బాలనర్స య్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య,సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి,మల్లెలమడుగు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

కరకగూడెం,ప్రభాతవార్తః



అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా కరకగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఆద్వర్యంలో టీపీసీసీ సభ్యులు డా.చందా సంతోష్ కుమార్,మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పంచాయితీ కార్మికులు చేసే పనులను అభినందిస్తూ వారిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ మేధావి,నవభారత నిర్మాత,బహుముఖ ప్రజ్ఞాశాలిగా అనగారిన పేద,బడుగు బలహీన వర్గాల క్షేమంకోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని అన్నారు. నాగబండి వెంకటేశ్వర్లు, మిట్టపల్లి నితిన్,చందా వెంకట రత్తమ్మ,తధితరులు పాల్గొన్నారు.

## ఆయుశ్మాన్ భారత్ హెల్త్ మేళా

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్14:

మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్ల యందు ఆయుశ్మాన్ భారత్ హెల్త్ మేళా కార్యక్రమాలు నిర్వహించినట్లు డాక్టర్ శివకుమార్ తెలిపారు. ప్రతి నెల 14న హెల్త్ మేళా నిర్వహించడం జరుగుతుందని అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.




# బీఆర్ఎస్ పార్టీకి పొంగులేటి వర్గీయులు మూకుమ్మడి రాజీనామాలు

అశ్వాపురం,ఏప్రిల్14,ప్రభాతవార్త.



ఖమ్మం మాజీ పార్లమెంటుసభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,పినపాక మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ వర్గీయులు మండల ప్రజాప్రతినిధులు,నాయకులు,ముఖ్యకార్యకర్తలు శుక్రవారం మూకుమ్మడిగా పార్టీసభ్యత్వానికి రాజీనామాలు చేశారు.రాజీనామాలు చేసినవారిలో ఎంపీపీ ముత్తినేని సుజాత, మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్,అమెర్దా ఎంపీటీసీ కొర్సా ముత్తయ్య, అశ్వాపురం, నెల్లిపాకబంజర ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుళ్ళూరి బ్రహ్మయ్య, తుక్కాని మధుసూదన్‌రెడ్డి, గొందిగూడెం సర్పంచ్, ఉపసర్పంచ్‌లు పాయం భద్రమ్మ,కాటిబోయిన నరేష్,గొల్లగూడెం సర్పంచ్, ఉపసర్పంచ్‌లు తాటి సుజాత,బొల్లినేని గణేష్, ఎలకలగూడెం, అమ్మగారిపల్లి, అమెర్దా, సీతారామపురం, నెల్లిపాకబంజర ఉపసర్పంచ్‌లు బూరక అశోక్,నేలపట్ల సుధాకర్‌రెడ్డి,బోళ్ళ సురేష్,కందుల వెంకన్న,అక్కినేని అచ్యుత రామారావు,జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్,ఎస్‌కే ఖదీర్, అశ్వాపురం ప్రాధమిక వ్యవసాయ సహకారసంఘం డైరెక్టర్లు సజ్జ రమేష్,బర్ల జలేందర్, బొల్లు కోటయ్య,యాసా శకుంతల, ఎఎంసీ డైరెక్టర్ కుంజా శ్రీను,తుమ్మలచెరువు మాజీ సర్పంచ్ వంకా సత్యనారాయణ, వందలాదిమంది వార్డుసభ్యులు వున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార య్రక్రమంలో ఉమ్మడిఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య మాట్లాడుతూ కేసీఆర్ నియంతృత్వ, కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పొంగులేటి చేపడుతున్న కార్యక్రమాలకు మనందరి మద్దతు వుండాలని,భవిష్యత్తులో ఆయన తీసుకునే నిర్ణయానికి మనం కట్టుబడి పనిచేయాలని, ఈ నెలాఖరులోగా మన మండలంలో ఐదువేలమంది కార్యకర్తలతో శంఖారావం పూరించాలని తెలిపారు. వేములపల్లి రమేష్,ఒరుగంటి రమేష్,తలపనేని కొండలరావు,రాయల భాస్కర్‌రావు,కోమటిరెడ్డి వెంకటరెడ్డి,నంబూరి వెంకన్న,అనేకమంది పొంగులేటి,పాయం వర్గీయులు,అభిమానులు పాల్గొన్నారు.

## పొగులేటికి మద్దుతుగా రాజీనామా

**-మాజీ ఎమ్మెల్యే పాయంతో పాటు పలువురు మూకుమ్మడి రాజీనామా**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్14:



మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ పినపాక మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు మూకుమ్మడిగా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసినట్లు ప్రకటించారు. మణుగూరు మండల కేంద్రంలోని గుట్టమల్లారం హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పొంగులేటి అనుచరులు ఈ నిర్ణయంతీసుకున్నారు. అనంతరం వారు విలేకరులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని అన్ని రకాలుగా వాడుకుని ఎటువంటి సోకాజ్ నోటీసు ఇవ్వకుండా బీఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ప్రజా అభిమానం, ఆదరణ ఉన్న నాయకుడు శ్రీనివాసరెడ్డి అని, మణుగూరు మండలంలో పొంగులేటి వర్గీయులం అందరం పార్టీకి రాజీనామా చేసి ఆయన వెంటనే నడుస్తామని తెలిపారు. మణుగూరు వైస్ ఎంపీపీ కేవీ రావు, ఉప సర్పంచ్‌లు పుచ్చకాయల శంకర్, గోరంట్ల కనకయ్య, వీరంకి వెంకట్రావ్‌గౌడ్, తరుణ్‌రెడ్డి, నాయకులు టీవీ సుబ్బారెడ్డి, నిట్టా జీవరత్నం, పల్లపు తిరుమలేష్, మాదాడి రాజేష్, బల్లెం సురేష్, కటుకూరి శ్రీనివాసరావు, పాతూరి వెంకన్న, దొడ్డపనేని మధుకుమార్, తమ్మిశెట్టి సాంబ, రామకృష్ణ, అచంట సాయి, మహిబూబ్ పాషా, రాజేంద్రప్రసాద్, సుజాత, మానసా, అనిత, మంగా, ప్రభావతి, పద్మ, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం యువతకు స్ఫూర్తి కావాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

మణుగూరు, ప్రభాతవార్త, ఏప్రిల్14:

భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం నేటి యువతకు స్ఫూర్తి కావాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పీవీ కాలనీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. రాజ్యాంగ స్ఫూర్తితో సింగరేణి సంస్థను కాపాడుకోవాలన్నారు. సింగరేణి ఎస్సీ ఎంప్లాయిస్ లైజన్ ఆఫీసర్‌గా తనకు బాధ్యతలు అప్పగించిన సింగరేణి సంస్థ సీఅండ్ఎండీ ఎన్.శ్రీధర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తొలుత ఎస్సీ, ఎస్టీ ఉద్యోగ సంఘాల నాయకులు, ఏరియా కార్మిక సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు, యూనియన్ల నాయకులు, ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ నాయకులు ఎస్.రమేష్, వెంకటరమణ, వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, రాముడు, నర్సింహారావు, వి.ప్రభాకర్‌రావు, సతీష్‌కుమార్, ఖాజీపేట కృష్ణ, మేకల ఈశ్వర్‌రావు, భూక్య కిషన్, అవినాష్, సింగు శ్రీనివాస్, రామేశ్వరరావు, రాముడు, దేవి, జాన్, వెంకటరత్నం, శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.



# గుత్తి కోయిలకు సోలార్‌లైట్లు పంపిణీ

**పేదలకు సేవ చేయడంలో నిజమైన తృప్తి**

**సీఐ బూర రాజగోపాల్**

కరకగూడెం,ప్రభాతవార్తః

పేదలకు సేవ చేయడంలోనే నిజైన తృప్తి ఉందని ఏడూళ్ల బయ్యారం సీఐ బూర రాజగోపాల్ అన్నారు.కరకగూడెం మండలంలోని చింతలగుంపు వలస ఆదివాసీలకు శుక్రవారం సికింద్రాబాదు ప్రాణిక్ హీలింగ్ సంస్థ ఆద్వర్యంలో దోమ తెరలు,కరకగూడెం పోలీస్‌శాఖ ద్వర్యంలో సోలార్‌లైట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించగా.ఈ కార్యక్రమనానికి ఏడూళ్ల బయ్యారం సీఐ బుర రాజగోపాల్ ముఖ్య అతిగా హాజరై ఆదివాసీలకు దోమ తెరలు,సోలార్‌లైట్లు అందజేశారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలని అన్నారు.మారుమూల గ్రామాల్లోని ప్రజలకు ప్రాణిక్‌హీలింగ్ సంస్థ సేవలు అందింటం అభినందనీయంవని అన్నారు.ఈ మేరకు సంస్థ సభ్యులు షేక్ సోందుపాషా మాట్లాడుతూ. పేదలకు సాయం చేయడంలో ప్రాణిక్ హీలింగ్ సంస్థ ముందుం టుందని అన్నారు.సూమారు 70 దోమ తెరులు పంపిణీ చేసినట్లు తెలిపారు.అనంతరం పోలీస్ శాఖ ఆద్వర్యంలో 30 సోలార్ లైట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో కరకగూడెం ఎస్సై ఇరుగు జీవన్‌రాజ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సింగరేణిలో ఘనంగా అంబేడ్కర్ జయంతి వేడుకలు





ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియాలో శుక్రవారం రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు జేకే కాలనీలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జేకే బస్‌స్టాఫ్ వద్ద ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించారు. బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ చిన్నతనంలోనే అంటరాని తనాన్ని ఎదుర్కొన్నారని అతను వేరే పిల్లలతో కలవకుండా, మాట్లాడకుండా పాఠశాల గదిలో ఒక మూలన కూర్చో బెట్టారని, ఆయన దళితులపై అంటరాని తనాన్ని, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని, స్వాతంత్ర్య భారత దేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖా మంత్రి, రాజ్యాంగ శిల్పి అని కొనియాడారు. కొలంబియా విశ్వవిద్యాలయం నుంచి పీహెచ్‌డి, లండన్ విశ్వవిద్యాలయం నుంచి డీఎస్సీ (డాక్టరేట్) పట్టాలను పొంది చాల అరుదైన గౌరవాన్ని సంపాదించారని, న్యాయ, సామాజిక, ఆర్థిక శాస్త్రాలలో పరిశోధనలు చేశారని, ఆయన మొదట్లో న్యావాదిగా, అధ్యాపకుడిగా, ఆర్థికవేత్తగా పనిచేశారని, తర్వాత భారతదేవ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషి చేశారని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌నుస్మరిస్తూ నృత్యరూపకాలు, వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్వోటూజీఎం మల్లారపు మల్లయ్య, అధికారుల సంఘం అధ్యక్షుడు పంజాల శ్రీనివాసు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఇతర విభాగాల అధిపతులు శేఖర్‌బాబు, క్రిస్టఫర్, దిలీప్‌కుమార్, చెన్నయ్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ జి.శ్రీహరి, పి.కృష్ణ, కె.సాయిస్వరూప్, ఎస్సీ లైజనింగ్ అధికారి కె.శ్రీనివాసరావు, ఎస్టీ లైజనింగ్ అధికారి ఉండం బ్రహ్మం, ఎస్టీ ఏరియా ప్రెసిడెంట్ వి.కిషన్, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, బి.రామారావు, మేకల శంకర్, ఈర్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

## ఏజెన్సీ ప్రాంత జీవో 3ని చట్టబద్ధత కల్పించాలి



ఇల్లెందు, ప్రభాతవార్త : ఏజెన్సీ ప్రాంత గిరిజనులకు ప్రాణ వాయువు అయిన జీవో నెంబర్ 3ని పునరుద్ధరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చట్టం చేయాలని టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఇస్లావత్ లక్ష్మణ్‌నాయక్ డిమాండ్ చేశారు. ఇల్లందులోని షాదీఖానా కాంప్లెక్స్‌లో శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య శంకర్ అధ్యక్షతన జిల్లా శాఖ విస్తృత స్థాయిసమావేశం జరిగింది. సమావేశంలో లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, బదిలీలు, ప్రమోషన్లపై నిర్ణయం తీసుకునే ముందు, ఏజెన్సీ ప్రాంత గిరిజన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిం చాలని కోరారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రతి ఐదేళ్లకోసారి ఇవ్వాల్సిన పీఆర్సీ ఇంకా ఇవ్వలే దని, వెంటనే ప్రకటించాలని తెలిపారు. పీఆర్సీ ద్వారా ఇవ్వాల్సిన ఏజెన్సీ ప్రాంత ఉద్యోగులకు ప్రత్యేక అలవెన్స్‌లు ఎస్సీఏ, ఏహెచ్‌ఆర్‌ఏలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ఏడాది వేసవి సెలవుల్లో ఇంటర్, పదో తరగతి పరీక్షల ఇన్విజిలేషన్ చేసిన ఉపాధ్యా యులకు రావాల్సిన ఈఎల్స్ ఇవ్వాలని డీఈవోలను కోరారు. డీఎస్సీ 2000, 2001, 2002 ద్వారా నియామకం పొందిన ఉపాధ్యా యుల సర్వీస్ రెగ్యులరైజేషన్ నియామకపు తేదీ నుంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లకావత్ శర్మన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ పదోన్నతులతో అడ్డం కిగా ఉన్న అడక్వెసీ అనే పదాన్ని తొలగిం చాలని డిమాండ్‌చేశారు. 317ద్వారా నష్టపోయిన ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరిం చాలని కోరారు. 2016 వేసవిలో ఎండీఎం డ్యూటీ చేసిన వారికి ఇవ్వాల్సిన ఈఎల్ ఇవ్వాలని కోరారు. భాషా పండితుల పోస్టులను అప్‌గ్రేడ్ చేసి భాషాపండితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ సమావేశంలో శివనాయక్, శోభన్, శ్యాంలాల్, లకావత్ రాం దాస్, లావుడ్యా రాందాస్, హతీరాం, శంకర్ నాయక్, రవీందర్, బానోత్ వీరునాయక్, మంగ్యానాయక్, పాపాలాల్, గంగావత్ శ్రీను, శ్రీకాంత్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# తుడుందెబ్బ ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని ఇల్లెందు పట్టణంలో ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈసం నరసింహారావుదొర ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు స్వర్ణపాక శ్రీకాంత్, తాటి రాజేష్, ఆలం శ్రీకాంత్, దుప్పటి కుమార్, పూనెం రమేష్, పూనెం సాగర్, చాపల రాజేష్, సముద్రాల తిరుమలరావు, మట్టల రత్నాకర్, ఈసం శేఖర్, సంఘ అశోక్‌లు పాల్గొన్నారు. టీ ఎం ఆర్ పీ ఎస్ ఆధ్వర్యంలో ఇల్లెందులోని కొత్తబస్టాండ్ సెంటర్లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, టీఎంఆర్ పీఎస్ జిల్లా అధ్యక్షుడు దళితరత్న మేకల శ్యామ్, నాయకులు పులిగండ్ల మాధవ రావు, జనగం కోటేశ్వరరావు, కొక్కు నాగేశ్వర రావు, బొప్పి భాగ్య, గండ్రాతి చంద్రావతి, నెమలి ధనలక్ష్మి, బోశాల దుర్గారావు, వంగూరు కోటయ్య, టేకుమట్ల దుర్గాప్రసాద్, రాచపల్లి శ్రీనివాస్, కొత్తపల్లి నవీన్, కుక్క రాము, ఈదుల ముత్తయ్య, కుక్కముడి శ్రీను, దేరంగుల పోషం, నెమలి ఎల్లయ్య, కొక్కు సరిత, పాలడుగు రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

# శాఖా గ్రంథాలయంలో అంబేడ్కర్ జయంతి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త : ఇల్లెందు పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ అక్కిరాజు గణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గాయత్రి పరివార్ యంగ్ నిర్మాణ కమిటి సమన్వయకర్త సతీష్ ఖండేలాల్ వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతి బి.తేజస్వినికి అందజేశారు. వ్యాసరచన పోటీల్లో బి.తేజస్విని ప్రథమ, నిహారిక, కల్యాణి తేజస్విని ద్వితీయ, వకృత్వ పోటీల్లో సాయి రిత్విక్, జూనియర్స్ విభాగంలో వ్యాసరచన పోటీలు ఎం.కిశోర్‌కుమార్, ప్రథమ, ఎస్కే సోహెల్‌పాషా ద్వితీయ బహుమతులు పొందగా, లైబ్రరియన్ రుక్మిణి పాల్గొన్నారు.




## జేకే-5 ఓసీలో అంబేడ్కర్ జయంతి వేడుకలు

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఉపరితల గనిలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గని మేనేజర్ పులి పూర్ణచందర్, సేఫ్టీ ఆఫీసర్ శివప్రసాద్, ప్రాజెక్టు ఇంజనీర్ చిన్నయ్య, డిప్యూటీ మేనేజర్ కిషన్, వెంకటేశ్వర్లు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.శ్రీహరి, గుర్తింపు సంఘం ఉపాధ్యక్షుడు ఎస్.రంగనాథ్, పిట్ సెక్రటరీ సంజీవరావు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ సభ్యులు మేకల శంకర్, ప్రభాకర్‌లు పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు

ఇల్లెందు, ప్రభాతవార్త :



ఇల్లెందు పట్టణం జేకే కాలనీలోని హరిహర క్షేత్రంలో అయ్యప్ప స్వామి పుట్టిన రోజు సందర్భంగా ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ, హరిసింగ్ నాయక్ దంపతులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. హరిహర క్షేత్రం ఆలయ కమిటీ ఛైర్మన్ ఎల్.కృష్ణ, పాలక మండలి సభ్యులు పర్రె స్వర్ణలత, కె.సంధ్య, రెబ్బ చంద్రశేఖర్, డీకొండ నాగరాజు, దుంపటి కృష్ణ, పులిగండ్ల గంగాధరరావు, ఆలయ సిబ్బంది రామకృష్ణలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంబేడ్కర్ జయంతి



ఇల్లెందు, ప్రభాతవార్త : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం బీఆర్ఎస్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జేకే కాలనీలో వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్ చేసిన సేవల్ని కొనియాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మనోహర్ తివారి, పరుచూరి వెంకటేశ్వర్లు, పర్రె శ్రీనివాస్, ఎస్కే పాషా, కుంట నవాబు, సనా రాజేష్, సూర్యనారాయణ, గొప్పగాని రాజ్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, రవితేజ, పాలడుగు రాజశేఖర్, చాంద్ పాషా, నెమలి నిఖిల్, నెమలి ధనలక్ష్మి, గండ్రాతి చంద్రావతి, నారాయణమ్మ, మదర్‌బీ, నీలం రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

## విద్యార్థి ఉద్యమాలలో చెరగని ముద్ర జార్జిరెడ్డి

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :



చెగువెరా వియత్నాం పోరాటం, యూఎస్ బ్లాక్ పాందర్స్ పోరాటాలకు ప్రభావితమై ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా విద్యార్థి ఉద్యమాన్ని నడిపించిన వ్యక్తి జార్జిరెడ్డి అని పీడీఎస్‌యూ కొత్తగూడెం డివిజన్ కార్యదర్శి యనగంటి వంశీవర్ధన్, ఇల్లెందు పట్టణ కార్యదర్శి ఎ.పార్థసారధిలు అన్నారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఇల్లెందులో శుక్రవారం జార్జిరెడ్డి 51వ వర్ధంతిని, అంబేడ్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. వారి సేవల్ని విద్యార్థులు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు తరుణ్ అధ్యక్షత వహించగా, నరేష్, రమేష్, శ్రీను, సుధాకర్, వంశీ, గణేష్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







దమ్మపేట, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త): దమ్మపేట మండల వ్యాప్తంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని మండలపల్లి క్రాస్‌రోడ్డు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కొమ్ముగూడెంలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు సోయం వీరభద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ క్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి సోయం మాట్లాడుతూ అంబేద్కర్ ఏ వర్ణానికో, ఏ కులానికో చెందినవారు కాదని ఆయన అందరి వాడని అన్నారు. సమాజంలో దళిత బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. యువతీ, యువకులు అంబేద్కర్ ఆశయ సాధన కోసం నిరంతరం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నెట్ల రామకృష్ణ, తనికెళ్ళ ఏసుపాదం, ఎలికే నర్సింహరావు, ప్రసాద్, శివాజీ, జోగారావు తదితరులు పాల్గొన్నారు.

**అంకంపాలెం గురుకుల పాఠశాలలో:**

మండలంలోని అంకంపాలెం గిరిజన బాలిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అంబేద్కర్ జయంతి వేడుకలను జరిపారు. ఈ నేపథ్యంలో పాఠశాల ఆవరణలో అంబేద్కర్ చిత్రానికి పూలమాల వేసి నివాళి అర్పించి మాట్లాడుతూ ప్రపంచంలో అపర మేధావిగా గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా భారత రాజ్యాంగ రూపకర్తగా భారతరత్నగా ఆయన చేసిన సేవను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం తోలెం వెంకటేశ్వర్లు, వార్డెన్ భవాని, శ్యామల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో:**

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 132 జయంతి వేడుకను జరిపారు. ఈ సందర్భంగా బిజెపి నియోజకవర్గ నాయకులు భూక్యా ప్రసాదరావు, మండల అధ్యక్షులు దారా నాగేశ్వరరావులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ తన జీవితాన్ని అంటరానివారు, మహిళలు, కార్మికుల అభ్యున్నతికే అంకితం చేశారని అన్నారు. రాజ్యాంగం ప్రకారమే ప్రతీ ఒక్కరూ నడుచుకోవాలని, వారిని స్పూర్తిని తీసుకొని వారి ఆశయాలకు అనుగునంగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉడతనేని విశ్వేశ్వరరావు, బాలాజీ, మునుగు రమేష్, చిన్ను రామారావు, మల్లిఖార్జునరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## విద్యుత్ ఉద్యోగుల జెఎసి సమావేశం

దమ్మపేట, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):



మండల కేంద్రం దమ్మపేటలో గల సెక్షన్ ఆఫీస్‌లో అశ్వారావుపేట సబ్ డివిజన్ స్థాయి ఉద్యోగులు, కార్మికుల జెఎసి సమావేశం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ సమావేశంలో ఈనెల 17వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించతలపెట్టిన సమ్మె పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ క్రమంలో జెఎసి నాయకులు మాట్లాడుతూ ఏప్రిల్ 2022న వేతన సవరణ చేయాల్సి ఉందని, నేటికి పిఆర్‌సి ఇంకా ఇవ్వలేదని, ఉద్యోగులకు ఇపిఎఫ్, జిపిఎఫ్, ఆర్టిజన్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, అన్‌మ్యాన్ కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, మీటర్ రీడర్, పీస్ రేట్ కార్మికులకు కనీస వేతనం కల్పించాలని, ఖాళీగా ఉన్న వేలాది పోస్టులు భర్తీ చేయాలని కోరారు. జెఎసి న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపు నివ్వడం జరిగిందని అన్నారు. దీనికి కారణం కార్మికులు, ఉద్యోగులు, ఇంజనీర్ల బాధ్యత కాదని పూర్తి బాధ్యత యాజమాన్యందే అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా జెఎసి చైర్మన్ సిహెచ్ మోహన్‌రావు, కన్వీనర్ రామకృష్ణ, వెంకటరాజు, శ్రీనివాసచౌదరి, ఆర్ వెంకటేశ్వర్‌రావు, కర్రి వెంకటేశ్వరరావు, ఉదయ్, హేమంత్, అశోక్, రాజారావు, గణేష్, వెంకటేశ్వరరావు, రత్నాజిరావు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు







అశ్వారావుపేట రూరల్, (ప్రభాతవార్త): బహుముఖ ప్రజ్ఞాశాలి, సామాజిక విప్లవ స్పూర్తి ప్రదాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. శుక్రవారం అశ్వారావుపేట మండల వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో:**

అశ్వారావుపేట మేజర్ పంచాయతీలోని పేటమాలపల్లిలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ నాయకులు జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్‌లు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ పురవీధుల్లో ద్విచక్రవాహన ర్యాలీ జై భీమ్ నినాదాలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నండ్రు రమేష్, ప్రమోద్, అల్లాడి రామారావు, రాంబాబు, నాగరాజు, నాగబాబు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ నగర్‌లో:**

పట్టణ సమీప అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నగర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జారె ఆదినారాయణ, జూపల్లి రమేష్‌లు పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ప్రజా నాయకుడు, లోక నాయకుడని ఆయన సేవలు అనిర్వచనీయం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మళ్ళ గోపి, వార శ్రీను, రాజు, పాస్టర్ కోట శ్రీను, హనమంతరావు, కృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

**వాసవిక్లబ్ ఆధ్వర్యంలో:**

అశ్వారావుపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలను జరిపారు. ఈ క్రమంలో అంబేద్కర్ విగ్రహానికి క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ త్యాగాలు, ఆయన రాజ్యాంగం రూపొందించిన తీపి జ్ఞాపకాలను గురు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు, రేపాక సత్యనారాయణ, కుమార్ రాజు, చిన్నపండు, కంచర్ల మల్లిఖార్జునరావు, సత్తిబాబు, నాగేశ్వరావు, దానయ్య, గారపాటి రాము తదితరులు పాల్గొన్నారు.

**నారాయణపురంలో:**

మండల పరిధిలోని నారాయణపురం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కంగాల పరమేష్, సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులు నిర్మల పుల్లారావు ఆధ్వర్యంలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యులు, సొసైటీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

**తిరుమలకుంటలో:**



మండల పరిధిలోని తిరుమలకుంట గ్రామంలో సిద్దెల రాము, గొల్లమండల అశోక్‌ల ఆధ్వర్యంలో భారతరత్న బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో అంబేద్కర్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మోటూరి బాబూరావు, గొల్లమండల వెంకటేశ్వరావు, సీతారామయ్య, పెంటారావు, కిషోర్, పవన్ కుమార్, ప్రవీణ్, దాసరి వెంకన్నబాబు, మోటూరి బాబు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి విఓఎల వినతి

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త): తమ దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి విఓఎలు సమస్యలతో కూడిన వినతిపత్రం ఉంచారు. ఐకెపి విఓఏ ఉద్యోగుల రాష్ట్ర సంఘం పిలుపు మేరకు శుక్రవారం స్థానిక పాత మండల పరిషత్ కార్యాలయం నుండి అంబేద్కర్ విగ్రహం వరకూ చేరుకొని అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం విగ్రహం వద్ద సమస్యల వినతిపత్రం ఉంచి విఓఎలు మాట్లాడుతూ తాము గత 20ఏళ్ళుగా గ్రామాలలో మహిళల అభ్యున్నతికి మహిళ స్వయం సహాయక సంఘాలు ఏర్పాటు చేస్తూ చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేలా ప్రోత్సహించి వారికి రుణాలు ఇప్పించి తిరిగి సక్రమంగా లోన్‌లు చెల్లించే విధంగా కృషిచేస్తున్నామన్నారు. కాని మాకు ప్రభుత్వం రూ.3900ఇస్తుందని ఇవి మాకు ఎటూ సరిపోవడం లేదన్నారు. కావున తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఐడి కార్డులు ఇవ్వాలని, వేతనాలను నేరుగా విఓఎల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, షాహీనా, శివకుమారి, భాగ్యలత, బేబి, బుజ్జి, సుజాత పాల్గొన్నారు.



## విగ్రహావిష్కరణకు హైదరాబాద్‌కు తరలిన ప్రజలు

అశ్వారావుపేట రూరల్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త): రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్ చేతుల మీదుగా హైదరాబాద్‌లో ప్రారంభించ నున్న 125 అడు గుల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు అశ్వారావుపేట మండలం నుండి రెండు బస్సుల్లో 110 మంది వెళ్ళడం జరిగింది. స్థానిక మండల పరిసత్ కార్యాలయం వద్ద శుక్రవారం తెల్లవారుజామున బస్సులను స్థానిక ఎంపిపి జల్లిపల్లి

# సత్యాగ్రహసభకు భారీగా తరలిన కాంగ్రెస్‌శ్రేణులు

మధిర,ఏప్రిల్14(ప్రభాతవార్త

హాత్‌సేహాత్‌జోడో యాత్ర పీపుల్స్ మార్చ్ పాదయాత్రను నిర్వహిస్తున్న సిఎల్‌పినేత మల్లుభట్టివిక్రమార్క ఆధ్వర్యంలో శుక్రవారం మంచిర్యాలలో నిర్వహించనున్న సత్యాగ్రహసభకు నియోజకవర్గం నుండి పెద్దఎత్తున్న కాంగ్రెస్‌శ్రేణులు తరలివెళ్ళారు. మధిరలో యాత్రకు సిద్ధం చేసిన బస్‌లను మండల కమిటీ అధ్యక్షుడు సూరంశెట్టికిశోర్, పట్టణ అధ్యక్షుడు మిర్యాల రమణగుప్త ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు, పలువురు సర్పంచ్‌లు పాల్గొన్నారు.



# భయం వద్దు..ప్రభుత్వం అండగా ఉంది: మదన్‌లాల్ భరోసా

## -రూ. 50వేల ఆర్థిక సాయం







*కారేపల్లి, ప్రభాతవార్త, ఏప్రియల్ 14*

చీమలపాడు ఘటన దురదృష్టకరమని, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని వైరా మాజీ ఎంఎల్ఏ బానోతు మదన్‌లాల్ అన్నారు. చీమలపాడులో 12న జరిగిన ఆత్మీయ



సమ్మేళనం సందర్బంగా గ్యాస్ సిలిండర్ పేలిన ఘటనలో బాదిత కుటుంబాలను శుక్రవారం మాజీ శాసనసభ్యులు బానోతు మదన్ లాల్ పరామర్శించి భరోసా కల్పించారు. చీమలపాడుకు చెందిన అజ్మీర మంగు, గేటురేలకాయలపల్లికి చెందిన ధర్మసోతు లక్ష్మణ్, స్టేషన్ చీమలపాడుకు చెందిన బానోతు రమేష్ కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. ప్రతి కుటుంబానికి రూ 50వేల చొప్పున ఆర్థిక సాయం అందజేసారు. తవిసెబోడుకు చెందిన తేజావత్ భాస్కర్ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న క్రమంలో కుటుంబానికి రూ. 25వేలు అందజేసారు చీమలపాడులో జరిగిన సంఘటన ప్రదేశాన్ని పరిశీలించి అక్కడ కొందరితో మాట్లాడారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఈ ఘటన జరగటం దురదృష్టకరమని మృతి చెందిన కుటుంబాలకు ప్రగాడ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం ద్వారా ప్రతి కుటుంబానికి ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా అందుతుందని తెలిపారు ప్రభుత్వం అన్ని విదాల ఆదుకోవడానికి ముందుకు వచ్చిందన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంటు , మంత్రి పువ్వాడ అజయ్, జిల్లా అధ్యక్షులు తాతా మధులు నిరంతరం సమీక్షిస్తున్నట్లు చెప్పారు. బాధితల సమస్యలు పరిష్కారం జరిగేలా తన వంతు సహకారం ఉంటుందన్నారు నష్టం తీవ్రమైందని పూడ్చులేనిదని అన్నారు. ఈ కార య క్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, రైతుబంధు జిల్లా సభ్యులు ఉన న్నం వీరేందర్, సర్పంబ్ భూక్యా రమణ,ఎంపిటిసి ధర్మసోతు శంకర్, రైతు బంధు మండల మాజీ కన్వీనర్ అనుమకొండ రమేష్, జమా మసీదు కమిటి అధ్యక్షులు గౌసుద్దీన్, జవ్వాజి శ్రీనివాసరావు, భూక్యా చందూనాయక్,పాటి రాంబాబు, అజ్మీర నరేన్, మాలోతు స్వామి, సైందు, రాము, ముత్యాలరావు, తాతా వెంకటేశ్వర్లు, గంగరబోయిన సత్యం, పి వెంకటేశ్వర్లు పెదబోయిన సురేష్, లక్ష్మి నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు







*వైరా, ఏప్రిల్14,ప్రభాతవార్త:*

బానోతు మదన్‌లాల్ క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత ప్రసాద్ మాట్లాడుతూ దేశ గర్వించదగ్గ మేధావుల్లో అంబేద్కర్ అగ్రగన్యుడన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తమాల విజయరాజు, మాదినేని దుర్గాప్రసాద్, ఆదూరి ప్రేమ్‌కఉమార్, యండ్రాతి గోపాలరావు, ముదిగొండ పుల్లయ్య, వల్లెపు రాము, నల్లమోతు లక్ష్మీనారాయణ, కారుకొండ బోసు, ఓంకార్, దేశినేని నాగరాజు, రంగా సత్యనారాయణ, బత్తుల వెంకటేష్, బత్తుల లింగారావు, సైదులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి**

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు అన్నారు. పాత బస్టాండ్ సెంటర్ నందు, సోమవరం గ్రామంలోని .అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో 11వ వార్డు కౌన్సిలర్ దారెల్లి పవిత్రకఉమారి, కాంగ్రేస్ పార్టీ నాయకులు కట్ల సంతోష్, నండ్రు నాగరాజు, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రాముడు, గుడిమల్ల రత్తయ్య, పాణ్యం భాస్కర్ గుత్తికొండ వీరబాబు, కంభంపాటి సత్యనారాయణ, నవీన్, పాగోలు హరీష్ పాల్గొన్నారు.

**అంబేద్కర్‌కు నివాళులు అర్పించిన జైపాల్**

మున్సిపాలిటీ కార్యాలయం నందు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ పితాని వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్‌లు లగడపాఇ లక్ష్మీరాజ్యం, దారెల్లి పవిత్రకుమారి, కన్నెగంటి హుస్సేన్, లగడపాటి ప్రభాకర్‌రావు, యుడిసి సిబ్బంది, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**బహుజన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్:**

బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకకలను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండ్ దగ్గర న్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ, విడిజి2 నంబూరి మధు , అధ్యక్షులు చింతోజు నాగేశ్వరరావు, జోన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, జిఎంటి కోఆర్డినేటర్ వుండ్రు శ్యామ్‌బాబు, మున్సిపాలిటీ చైర్మన్ సూతకాని జైపాల్, రీజియన్ సెక్రటరీ పెనుగొండ ఉపేంద్రరావు, అన్నదాత వెంకటేశ్వరరావు, ఏపూరి రాజారావు, రంగా సత్యనారాయణ, శీలం పిచ్చిరెడ్డి, వై.బుచ్చిరామారావు పాల్గొన్నారు.

## డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతి వేడుకలు

*వైరా, ఏప్రిల్14,ప్రభాతవార్త:*



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, మార్కెట్ కమిటీ చైర్మన్ బిడికె.రత్నం, దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు లాల్‌మహ్మద్, వైరా నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు భూమాత కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు డాక్టర్ కోటయ్య, జిల్లా నాయకులు డాక్టర్ కాపా మురళీకృష్ణ, మున్సిపాల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబాసాహెబ్, అప్పం సురేష్, సోసల్ మీడియా కోఆర్డినేటర్ మోటపోతుల సురేష్, ఎమ్మెల్యే పిఏ అఫ్రోజ్, పర్సనల్ సెక్రటరీ బండారుపల్లి క్ష్మన్, పట్టణ నాయకులు మరికంటి శివ, కర్నాటి హనుమంతరావు, ఏదునూరు శ్రీను, నందిగామ మనోహర్, వల్లెపు రాము, పూర్ణకంటి లక్ష్మయ్య, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలి

*వైరా, ఏప్రిల్14,ప్రభాతవార్త:*



డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సిఐ టి.సురేష్ అన్నారు. శుక్రవారం పాలడుగు, గన్నవరం, కెజి సిరిపురం గ్రామాల్లో .అంబేద్కర్ జ యంతి వేడుకల్లో మాట్లాడుతూ భారతదేశ ప్రజలందరూ సమానమే ననిన్నారు యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గరికపాటి కుమార్, గ్రామపంచాయతీ సర్పంచ్ శీలం రమాదేవి, బిఆర్.అంబేద్కర్ యూత్ అధ్యక్షులు మోదుగు కిషోర్, ఎంఆర్‌పిఎస్ నాయకులు కోట కోటి, వెంకటేశ్వర్లు, మోదుగు యేసు, సైదులు, మోదుగు మురళి, వెంకటి, రాజేష్, మోదుగు నాగులు, బలుగూరి సైదుబాబు, వేల్పుల సైదుబాబు, బిఆర్.అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.




## అంబేద్కర్ రాజ్యాంగం దేశానికే మార్గదర్శకం

*కారేపల్లి, ప్రభాతవార్త,*



డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం బారత దేశానికే మార్గదర్శకంగా ఉందని మాజీ శాసనసబ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు శుక్రవారం కారేపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసారు. బలహీనవర్గాల జాతులు, కులమతాలకు అతీతంగా అందరూ ఐక్యంగా ఉండాలని అంబేద్కర్ ఆశయాలు మనకు సూచిస్తున్నాయన్నారు. ఈ కార య క్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, రైతుబంధు జిల్లా సభ్యులు ఉన న్నం వీరేందర్, సర్పంబ్ భూక్యా రమణ,ఎంపిటిసి ధర్మసోతు శంకర్, రైతు బంధు మండల మాజీ కన్వీనర్ అనుమకొండ రమేష్, జమా మసీదు కమిటి అధ్యక్షులు గౌసుద్దీన్, జవ్వాజి శ్రీనివాసరావు, భూక్యా చందూనాయక్,పాటి రాంబాబు, అజ్మీర నరేన్, మాలోతు స్వామి, సైందు, రాము, ముత్యాలరావు, తాతా వెంకటేశ్వర్లు, గంగరబోయిన సత్యం, పి వెంకటేశ్వర్లు పెదబోయిన సురేష్, లక్ష్మి నరసింహాచారి తదితరులు పాల్గొన్నారు.

## వీరయ్యకు నివాళులు అర్పించిన రేణుకాచౌదరి

*వైరా, ఏప్రిల్14,ప్రభాతవార్త:*



సిరిపురం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకుడు మట్టూరి వీరయ్య నివాసంలో ఆయన చిత్రపటానికి కేంద్రం మాజీ మంత్రి రేణుకాచౌదరి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వీరయ్య కాంగ్రేస్ పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, ధరావత్ రామ్మూర్తి నాయక్, సూరంపల్లి రామారావు, కట్ల సంతోష్, రేచర్ల నాగేశ్వరరావు, రేచర్ల రాముడు, గుత్తికొండ వీరబాబు, నున్నా రామకృష్ణ, పగడాల మంజుల తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మదన్‌లాల్



*వైరా, ఏప్రిల్14,ప్రభాతవార్త:*

వైరా 14వ వార్డులో గుగులోత్ వారి వివాహ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ నూతన దంపతులైన శివకృష్ణ, రాజేశ్వరిలను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో వైరా సొసైటీ డైరెక్టర్ దొంతెబోయిన వెంకటేశ్వర్లు, మాదినేని దుర్గాప్రసాద్, హనుమకొండ రమేష్, పాముల వెంకటేశ్వర్లు, ఆదూరి ప్రేమ్‌కుమార్, నల్లమోతు లక్ష్మీనారాయణ, యండ్రాతి గోపాలరావు, బత్తుల లింగారావు, వల్లెపు రాము, పోశం శ్యామ్, ముదిగొండ పుల్లయ్య, రంగా సత్యనారాయణ, బత్తుల వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## విజ్ఞాన్ స్కూల్‌లో అంబేద్కర్ జయంతి

*వైరా, ఏప్రిల్14,ప్రభాతవార్త:*

డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని విజ్ఞాన్ స్కూల్‌లో వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములుఅంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేశారు. సమానత్వం, సోదరభావం, మహిళా హక్కుల కోసం ఆయన పోరాడిన తీరును గురించి చెప్పారు. స్కూల్ కరస్పాండెంట్ జయప్రకాశ్ మాట్లాడుతూ సరైన వసతులు లేని సమయంలో కూడా ఉన్నత చదవులు చదువుకొని ఉన్నతమైన స్థాయికి ఎదగిన అంబేద్కర్‌ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాదినేని సునీత, స్పోకెన్ ఇంగ్లీష్ భాస్కర్, కరస్పాండెంట్ జయప్రకాశ్, సతీమణి మంజుల, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీజేపి వైపు వెళితే మిమ్మల్ని మీరు గోరి కట్టుకున్నట్లే: బాగం





**కల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

బీజేపి వైపు వెళితే మిమ్మల్ని మీరు గోరి కట్టుకున్నట్లే అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు అన్నారు. కల్లూరులో సిపిఐ సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి దండు ఆదినారాయణ అధ్యక్షతన ప్రజా చైతన్య యాత్ర సభ జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జరిగిన ఈ యాత్రలో ఆయన మాట్లాడుతూ డబ్బున్న వారు, డబ్బు కోసం బిజేపి వైపు చూస్తున్నారని, అలా వెళ్ళవద్దని ఆయన కోరారు. దేశాన్ని ఎప్పటికీ నరేంద్రమోడి ఒక నియంత లాగా పరిపాలిస్తున్నాడని, దేశంలో రాజ్యాంగానికి ఉన్న విలువలను తగ్గిస్తున్నాడని ఆయన పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న చట్టాలను తుంగలో తొక్కేస్తున్నాడని, దేశంలో ఒకే రాజు, ఒకే మతం, ఒకే భాష ఉండాలని చూస్తున్నాడని, రాబోయే రోజుల్లో అన్ని విధాలుగా అన్ని రంగాల్లో దివాలా తీస్తూ నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తున్నాడని ఆయన వివరించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కేసీఆర్ రక్షిస్తున్నారని, కేంద్ర ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం ఎక్కడ దొరుకుతుందని ఇబ్బందులు పాలు చేయాలని చూస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఎం మండల కార్యదర్శి తన్నీరు కృష్ణార్జునరావు, బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎంపిపి బీరవల్లి రఘు, జట్పిటిసి కట్టా అజయ్‌కుమార్‌లు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి దామాల దయాకర్‌రావు, జిల్లా ఏఐటియూసి ఉపాధ్యక్షుల వేము రాంబాబు, సిపిఐ పార్టీ జిల్లా మండల, ఏఐటియూసి నాయకులు, కార్యకర్తలు పాల్గొని యాత్రకు స్వాగతం పలికారు.

# పొత్తులు, సీట్లు మాకు ముఖ్యం కాదు, ప్రజాస్వామ్య పరిరక్షణే మా ధ్యేయం

-సంపన్నుల కోసం మాత్రమే బిజేపి పరిపాలన -బిజేపిను గద్దె దించేందుకు ఏ రాజకీయ పార్టీలతోనైనా సహాయ సహకారాలందిస్తాం

## బాగం , పోటు ప్రసాద్





**పెనుబల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

కేంద్రంలో బిజేపి ప్రభుత్వ పరిపాలన సంపన్నుల కోసం మాత్రమే కొనసాగుతుందని, బిజేపిను గద్దె దించేందుకు ఏ రాజకీయ పార్టీలతోనైనా సహాయ సహకారాలందిస్తామని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు పేర్కొన్నారు. సిపిఐ రాష్ట్ర వ్యాప్త ప్రజాపోరు యాత్ర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వియం. బంజర్‌లో నాలుగు రోడ్ల కూడలిలో భారీ ఊరేగింపు జరిపి, కొత్తగూడెం రోడ్‌లో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రజాపోరు యాత్రలో భాగంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ అనేక దశాబ్దాల పాటు ప్రజాస్వామ్య భారతదేశంలో కొనసాగిన రాజ్యాంగ విలువలకు బిజేపి తిలోదకాలు ఇచ్చి ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధ కాండ చేస్తుందని ప్రజాస్వామ్యం, లౌకిక వాదం పునాదులుగా రూపుదిద్దుకున్న వ్యవస్థ ఇప్పుడు బిజేపి కారణంగా ప్రమాదంలో పడిందని అన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థ మోడి విధానాలతో కుదేలైందని ఆయన ఎద్దేవ చేశారు. సంపన్నుల కోసం మాత్రమే బిజేపి పరిపాలన కొనసాగుతుందని విమర్శించారు. ఈ దేశంలో సామాన్యులు సమిధలుగా మారుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్పోరేట్ శక్తులకు అన్ని వనరులు కల్పిస్తున్న బిజేపి అంబానీ, ఆదానీలను పెంచి పోషించి భారతదేశ సంపదను వారికి దోచిపెడుతుందని ఆయన ఆరోపించారు. మతం పేరున విభజన తీసుకొచ్చి రాజకీయ లబ్ది పొందాలని బిజేపి ప్రయత్నిస్తుందన్నారు. బిజేపి విధానాలను ప్రశ్నించిన వారిపై నిర్భందాలు కొనసాగిస్తూ జైలుకు పంపుతూ మతం పిచ్చితో హత్యలకు పాల్పడుతుందని ఆయన ఆరోపించారు. విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజేపిని ఇంటికి పంపడమే ఒకే ఒక ఎజెండాగా వామపక్ష లౌకిక ప్రజాయాత్రను సిపిఐ నిర్వహిస్తుందన్నారు. బిజేపిను గద్దెదించేందుకు ఏ రాజకీయ పార్టీలతోనైనా సహాయ సహకారాలందిస్తామని అన్నారు.

**పొత్తులు, సీట్లు మాకు ముఖ్యం కాదు, ప్రజాస్వామ్య పరిరక్షణే మా ధ్యేయం.....**

పొత్తులు, సీట్లు మాకు ముఖ్యం కాదు, ప్రజాస్వామ్య పరిరక్షణే మా ధ్యేయం అని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మునుగోడులో బీఆర్ఎస్ పార్టీకి వామపక్షాలు మద్దతిచ్చాయని, ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయని కానీ మా వాదన ఓట్లు కాదు.. సీట్లు కాదు.. ప్రజాస్వామ్య పరిరక్షణ మాకు ముఖ్యం అని అన్నారు. తెలంగాణలో బిజేపిని కాలు మోపనీయమని, బిజేపికి వ్యతిరేకంగా పోరాడే పార్టీలతో మా పార్టీ కలిసి వచ్చే విధంగా ప్రతి నిర్ణయం తీసుకుంటామని అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యల పట్ల సిపిఐ పోరాడుతూనే ఉందని, ఈ యాత్రలో భాగంగా పోడు భూములకు పట్టాలు, సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణం, రేషన్ కార్డులు, మౌలిక సదుపాయాల కల్పన, డబుల్ బెడ్రూం ఇల్లు, ధరణి రద్దు, ఇతర సమస్యల పరిష్కారం లక్ష్యంగా సిపిఐ జిల్లాలో అన్ని మండలాల్లో ప్రజా సమస్యలపై గొంతెత్తి పోరాడుతుదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, యర్రా బాబు, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, ఏపూరి లతాదేవి, సిపిఐ మండల కార్యదర్శి కొమ్మినేని సుధాకర్, సిపిఎం జిల్లా నాయకులు చలమాల విఠల్‌రావు, మాలమహానాడు రాష్ట్ర నాయకులు మేకతొట్టి కాంతయ్య, బీఆర్ఎస్ యువజన నాయకులు వంగా నిరంజన్, సిపిఐ మండల నాయకులు పొదిల భాస్కర్, పైడా కిరణ్, మడకం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కల్లూరులో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**కల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

కల్లూరు అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ ఫౌండేషన్ కమిటి ఆధ్వర్యంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలను అంబేద్కర్ నగర్‌లో అత్యంత ఘనంగా గజమాలతో, పూలతో అంబేద్కర్‌ను సత్కరించి అనంతరం అంబేద్కర్ జెండాను రిటైర్డ్ ఉద్యోగి గుంటక శ్రీనివాస్ దాసు, కమిటి సభ్యులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి బీరవల్లి రఘు, సిఐ హనూక్, తోపుదు బండి సాధిక్ అలి, లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, ముస్లిం మైనార్టి మత పెద్దలు సయ్యద్ అలీ, ఇమామ్, మేకతొట్టి పుల్లయ్య, అంబేద్కర్ తదితరులు మాట్లాడారు. అనంతరం కమిటి సభ్యులు ఉబ్బన బాబూరావు, ఉబ్బన ప్రభాకర్‌రావ, బీరవల్లి రాంబాబు, ముత్తమాల సురేష్, దామాల రాజు, యనమల నాగరాజు, బర్రె విజయ్‌కుమార్, అంబేద్కర్ నగర్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అంబేద్కర్ నగర్ నుండి ఎన్ఎస్‌పి క్రాస్ రోడ్డు వరకు, కల్లూరు కొత్త బస్టాండ్ నుంచి కల్లూరు సెంటర్‌లో ఉన్న అంబేద్కర్ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలి నిర్వహించారు. సాయంత్రం అంబేద్కర్ నగర్‌లో అంబేద్కర్ జీవిత చరిత్రపై వక్తలు ప్రసంగించారు. అనంతరం అంబేద్కర్ జీవిత చరిత్రపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఇఫ్తార్ విందు

**కల్లూరు, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

ఎన్ఎస్‌పి కౌసర్ మసీద్‌లో శుక్రవారం రాత్రి రియల్ ఎస్టేట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉయ్యూరు రఘుపతిరెడ్డి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. రఘుపతిరెడ్డి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ సదర్ ఎస్‌కె. బడేమియా, ముస్లిం ప్రముఖులు ఎస్‌కె. సుభాని, ఎస్‌కె. మదార్, సయ్యద్ అమీరుద్దీన్, ఎస్‌కె. సైదా లు పాల్గొన్నారు.






## సిపిఐ ప్రజా పోరుకు బీఆర్ఎస్, సిపిఎం, సంఘీభావం



**పెనుబల్లి, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

శుక్రవారం విఎం. బంజర్ చేరుకున్న సిపిఐ ప్రజాపోరు యాత్రకు వియం బంజర్ శివారులో టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కనగాల వెంకట్రావు, జట్పిటిసి సభ్యులు చెక్కిలాల మోహన్‌రావు, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, విఎం. బంజర్ సర్పంచ్ పంతులి, పెనుబల్లి సర్పంచ్ బాబు నాయక్, వియం. బంజర్ ఎంపిటిసి వంగా ఝాన్సీ, మండల కార్యదర్శి భూక్య ప్రసాద్, తేళ్ళూరి నాగేశ్వరరావు, చంద్రశేఖర్, కోమటి ప్రసాద్, సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్‌రావు, మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల నాయకులు తాండ్ర రాజేశ్వరరావు, మాల మహానాడు రాష్ట్ర నాయకులు మేకతొట్టి కాంతయ్య, ఇతర ప్రజా సంఘాల నాయకులు యాత్రకు స్వాగతం పలికి సంఘీభావం తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**తల్లాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

తల్లాడ విద్యుత్ సబ్‌స్టేషన్ సాంకేతిక మరమ్మత్తుల దృష్ట్యా శనివారం ఉదయం గం. 08.00ల నుండి మధ్యాహ్నం గం. 1.00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని అసిస్టెంట్ ఇంజనీర్ రాజేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. సబ్‌స్టేషన్ పరిధిలో గల అన్ని గ్రామాలకు, పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగ దారులు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని పేర్కొన్నారు.

## తల్లాడలో అంబేద్కర్ జయంతి వేడుకలు





**తల్లాడ, ఏప్రిల్ 14, ప్రభాతవార్త**

టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ మంత్రి సంభాని ఆదేశాల మేరకు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్ళ వెంకటేశ్వర్లు అధ్యక్షతన బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను తల్లాడలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, ఎస్ఐ పి. సురేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్‌కుమార్, కిసాన్ సెల్ అధ్యక్షులు ఎర్రి కృష్ణారావు, షేక్ జమాల్, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



**మండల పరిషత్ కార్యాలయంలో...**

అంబేద్కర్ జయంతి వేడుకలను మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, ఎంపిఓ కొండపల్లి శ్రీదేవి, సొసైటి డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, జోనల్ సభ్యులు దగ్గుల శ్రీనివాసరెడ్డి, తల్లాడ మేజర్ గ్రామపంచాయితీ ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లాడ పంచాయతీ శివారు నారాయణపురం ఎస్సీ కాలనీలో

అలాగే తల్లాడ పంచాయితీ శివారు నారాయణపురం ఎస్సీ కాలనీలో, తల్లాడ పంచాయతీ అవరణలోని అంబేద్కర్ భవనం నిర్మించే ప్రదేశంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొని అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఈఓ వై. సువర్ణ ఉమలతో పాటు నారపోగు ప్రసాద్, అప్పారావు పాల్గొన్నారు.

# దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్





**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** దళిత వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య కొనియాడారు. బిఆర్ అంబేద్కర్ 125వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం బిఆర్ఎస్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటం వద్ద ఆయన పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వజ్జ రమ్య, పిఏసిఎస్ చైర్మన్ కోటి సైదారెడ్డి, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ శాఖమూరి సతీష్, నాచేపల్లి సర్పంచ్ మందడి రాజేష్, మండల బిఆర్ఎస్ కార్యదర్శి యన్నబోయిన శ్రీను, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జ శ్రీనివాసరావు, నంబూరి సత్యనారాయణ, కుండా శ్రీనివాసరావు, నల్లాని మల్లికార్జునరావు, చిలకబత్తిన వీరబాబు, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, కాటూరి ప్రసాదు, నేరెళ్ళ నర్సింహారావు, గారపాటి నర్సింహారావు, బానోత్ శంకర్, కొండా కనకప్రసాదు, కొర్లకుంట కిరణ్, పాపినేని వెంకటనారాయణ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు. అలాగే, పైనంపల్లి గ్రామం నందు శుక్రవారం అంబేద్కర్ జయంతి వేడుకలు ఆగ్రామ పిఏసిఎస్ చైర్మన్,డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతేకాక, నేలకొండపల్లి మండల సిపిఎం పార్టీ కార్యాలయం నందు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీపిఎం జిల్లా నాయకుడు గుడవర్తి నాగేశ్వరరావు, మండల సిపిఎం కార్యదర్శి కేవి రెడ్డి, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రూరల్‌లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** నవభారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలను ఖమ్మం రూరల్ మండలంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, నాయకులు కలిసి రూరల్ మండలం నాయుడుపేట చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ.. అంబేద్కర్ తన జీవితాన్ని పూర్తిగా అణగారిన పేద, దళిత వర్గాల అభివృద్ధికి అంకితం చేశారన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ నేటి తెలంగాణ రాష్ట్రం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ప్రసాదించిన హక్కు ద్వారానే ఏర్పడిందన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ వాదులు, బీజేపీ నాయకుల పోరాట ఫలితంగా హైదరాబాద్‌లో అంబేద్కర్ విగ్రహం ప్రతిష్టించబడిందని, కానీ అంబేద్కర్ ఆశయాలకు సీఎం కేసీఆర్ తూట్లు పొడుస్తున్నాడని విమర్శించారు. అదేవిధంగా భారత రాజ్యాంగాన్ని మార్చాలని కేసీఆర్ వ్యాఖ్యానించడం అంబేద్కర్‌ని అవమానించడమేనని, తెలంగాణలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రజాస్వామిక పాలనకోసం ప్రజలు ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధికారి ప్రతినిధి నూకల రామ్మోహన్‌రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు వీరెల్లి లక్ష్మయ్య, యువమోర్చా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నీటి కోటయ్య, ఎల్లారావు, సీనియర్ నాయకులు, బీజేపీఎం జిల్లా కార్యదర్శి పృథ్వీ రాథోడ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు చీమలదారి విశ్వనాథం, వేగినాటి రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శి లంకపల్లి సాగర్, కొమరబత్తిని వెంకన్న, బానియా నాయక్, ఉపేందర్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):**



ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు చేపట్టాలని, అందుకు పౌష్టికాహారం తీసుకోవాలని పిఏసిఎస్ వైద్యాధికారి డాక్టర్ రచ్చ శ్రావణ్‌కుమార్ వెల్లడించారు. శుక్రవారం పిహెచ్‌సి పరిధిలోని చెరువుమాధారం, బుద్దారం, మంగాపురం గ్రామాలలో పల్లె దవాఖానాల హెల్త్‌మేళా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత, పిహెచ్‌ఎస్ చావా దుర్గ, వైద్య సిబ్బంది డాక్టర్ నిరోష, ఉమామహేశ్వరీ, అనూష, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**గుండాల, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):**



మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి ఎంపిపి ముక్తి సత్యం, సర్పంచ్ కోరం సీతారాములు, సిఐ కరుణాకర్, ఎస్ఐ రాజశేఖర్‌లు పూలమాలలువేసి నివాళ్ళుఅర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ కొనసాగించాలని అన్నారు. వ్యక్తిగత ప్రయోజనాలు పక్కనపెట్టి సమాజం మేలు కోరి ప్రతీ ఒక్కరూ ముందుకు సాగాలన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సేవామార్గాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసం శంకర్, గుండాల మాజీ సర్పంచ్ కొమరం శాంతయ్య, పూనెం శ్రీను, రాంబాబు సంజీవ్, చంద్రయ్య, సత్యం, దుర్గం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేశ మహనీయుడు జయంతి వేడుకలు



**ముదిగొండ, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త):** ముదిగొండలో దేశ మహనీయుడు అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, పెద్దలు కోలాటం, ఆటపాటలతో ముదిగొండ కాలనీ నుండి అంబేద్కర్ ప్రధాన సెంటర్ ఊరేగింపుగా వచ్చి విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి పులిహోర, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ కార్యాలయంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలోని వీధి వీధి, ప్రధాన సెంటర్‌లలో అంబేద్కర్ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, చిన్నారులు, యువత, నాయకులు, పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త):** బి.ఆర్. అంబేద్కర్ 132 వ జయంతి వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి యం.పి.పి సున్నం లలిత, సర్పంచ్ బోడా పద్మ, యస్.ఐ షాహిన, యం.పి.టి.సి కృష్ణారెడ్డిలుపూలమాల వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వనమా గాంధీ, జంగాల శ్రీనివాసరావు, పర్సా వెంకటేశ్వరరావు, భీముడు, చల్లా పుల్లయ్య, చల్లా రమేష్, రుంజా శ్రీను, ఇనపనూరి రాంబాబు, బాబు, వెంకన్న, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.




## ఘనంగా అంబేద్కర్ జయంతి



**ముదిగొండ, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త):** వల్లభి గ్రామంలో డా॥ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమంను యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడిత ప్రజలు అభ్యున్నతి కోసం, బహుజన వర్గాల సంక్షేమం కోసం, పేద ప్రజల సమానత్వం కోసం నిరంతరం పోరాడి ఎన్నో రాజ్యాంగ హక్కులు కల్పించిన మహనీయుడు అంబేద్కర్ అని ఎస్సీ సెల్ అధ్యక్షులు చేకూరి రామారావు, వల్లభి ఎంపీటీసీ బిచ్చాల బిక్షం కొనియాడారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ చేకూరి బిక్షం, గోపాల్, చింతమాల వంశ్య, శివ, నిఖిల్, నల్లగొండ నాగేశ్వరరావు, పిల్లుట్ల రమేష్, వినోద్, కోయ అశోక్, యడవల్లి హరీష్, రవీందర్, వెంకటచలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం రూరల్, ఏప్రిల్ 14 (ప్రభాతవార్త):** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని ఖమ్మం రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం నందు జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎంపీపీ బెల్లం ఉమ పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. భారత సమాజానికి అంబేద్కర్ చేసిన సేవలు మరువలేనివని, అంటరాని వర్గాల పట్ల సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. మహిళలు, కార్మిక హక్కులకు మద్దతుగా నిలిచాడని, రాజ్యాంగ ప్రధాన వాస్తుశిల్పి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు యండపల్లి వర ప్రసాద్, ప్రజా ప్రతినిధులు, ఎంపీవో శ్రీనివాసరావు, పర్యవేక్షకులు సుధాకర్‌రెడ్డి, ఏపీవో శ్రీదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**తిరుమలాయపాలెం, ఏప్రిల్ 14, (ప్రభాతవార్త):** డా॥ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని మేడిపల్లి పంచాయితీ కార్యదర్శి సాలె ఉపేందర్ శుక్రవారం తెలిపారు. మేడిదపల్లి సర్పంచి బండ్ల విజయ సురేష్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉపేందర్ మాట్లాడుతూ.... భారతదేశంలో విభజన సాతులు స్వేచ్ఛ రజీవితం గడుపుతున్నారంటే భారతరత్న డా॥ బిఆర్ అంబేద్కర్ ప్రతి మనిషి గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు. భారతదేశంలో ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్న రిజర్వేషన్ ఫలాలు అనుభవిస్తున్నారంటే బీఆర్ అంబేద్కర్ త్యాగపల్లి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఎర్ర పుష్పలత పాల్గొన్నారు. అనంతరం గ్రామ దీపికలు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, రావుల వెంకటరెడ్డి, లచ్చిరెడ్డి, బండ్ల సురేష్, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.